SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

302131

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52. సంచిక 253

విజయవాడ, శుక్రవారం 17-12-1965 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు : 8 పైసలు

అదనపు శిస్తుచట్టం: హైకోర్టు తీర్పుపై సుప్రీమ్ కోర్టు స్టే

ప్రత్యేక రిజిస్టర్లు పెట్టి రసీదులు ఇచ్చే పద్ధతిపై శిస్తువసూలుకు అనుమతి

రాష్ట్ర ప్రభుత్వ అప్పీలుపై తాత్కాలిక ఉత్తర్వు : ఫిబ్రవరి మొదటివారానికి విచారణ వాయిదా

న్యూఢిల్లీ, డిసెంబర్ 16

ఆంధ్రప్రదేశ్ లో కొన్నివర్గాల భూములపై అదనపు శిస్తు విధిస్తూ రాష్ట్రప్రభుత్వం తీసుకొన్న చర్య రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటిస్తూ ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు యిచ్చిన తీర్పు అమలును సుప్రీంకోర్టు నేడు నిలిపివేశింది.

ప్రత్యేక రిజిస్టర్లుపెట్టి, భాతాలు తెలిపి, ప్రత్యేక రసీదులు యిచ్చే పద్ధతిపై అదనపు శిస్తు వసూలు చేయాలని రాష్ట్రప్రభుత్వం పెట్టుకొన్న దరఖాస్తుపై సుప్రీంకోర్టు స్టే ఉత్తర్వు మంజూరుచేస్తూ, రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది.

రాష్ట్రప్రభుత్వం పెట్టుకున్న దరఖాస్తుపై వివారణ జరిగి, తీర్పు ప్రతికూలంగా వున్నట్లయితే యిప్పుడు వసూలు చేసిన అదనపు శిస్తు భవిష్యత్‌శిస్తుకు సర్దుబాటు చేయాలనీ, లేదా కోర్టువారు ఆదేశించిన పద్ధతితో దీనిని సర్దుబాటు చేయాలనికూడ సుప్రీంకోర్టు ఆదేశించింది.

ప్రతివాదులకు హైకోర్టులో వారి న్యాయవాదులద్వారా రాష్ట్రప్రభుత్వం నోటీసులు పంపింది. యీ నోటీసులు రెండు తెలుగు దినపత్రికల్లో ప్రకటించాలనిగూడ సుప్రీంకోర్టు ఆదేశించింది.

1962 ఆంధ్రప్రదేశ్ భూశిస్తు సవరణచట్టాన్ని శాసనసభ 1962 డిసెంబరులో ఆమోదించింది. ఈ చట్టం 1962 జూలై ఒకటవ తేదీనుండి అమలులోకి వచ్చినట్లు పరిగణించారు. ఈ చట్టంవలన కొన్నివర్గాల భూములపై అప్పుడున్న రేట్లపై 50 శాతం నుండి 100 శాతంవరకు అదనపు శిస్తువిధింపు జరిగింది.

రాష్ట్రప్రభుత్వపు యీ చర్యను రాష్ట్రంలోని అనేకమంది భూకామందులు హైకోర్టులో సవాలుచేస్తూ దరఖాస్తు చేశారు.

దీనిపై 1965 సెప్టెంబరు 2వ తేదీన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు యీ చట్టం చెల్లదని తీర్పు యిచ్చింది. కొన్నివర్గాల భూములపై అదనపుశిస్తు విధించటం రాజ్యాంగంలోని 14, 19 (1) (ఎఫ్) సూత్రాలకు విరుద్ధమని తమ తీర్పులో హైకోర్టు ప్రకటించింది.

హైకోర్టు యిచ్చిన యీ తీర్పుపై రాష్ట్రప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీలు దాఖలు చేసింది.

ప్రభుత్వంతరపున సుప్రీంకోర్టులో — అటార్నీ జనరల్ శ్రీ సి. కె. దఫ్తరీ, శ్రీ పి. రామిరెడ్డి పాల్గొన్నారు.

1966 ఫిబ్రవరి మొదటివారంలో యీ అప్పీలుపై సుప్రీంకోర్టులో విచారణ జరుగవచ్చును.

మద్రాసుపద్ద ఎరువుల ఫ్యాక్టరీ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 : భారతప్రభుత్వం, ఎ. ఐ. బి. సి.ల సంయుక్త ఆధ్వర్యాన మద్రాసులో నెలకొల్పనున్న 200000 టన్నుల నత్రజని ఎరువులు ఉత్పత్తిచేసే కర్మాగారానికి సంబంధించిన ముసాయిదా నివేదిక రూపొందించబడడంతో ఎరువుల ఉత్పత్తిలో ఇప్పుడువున్న ఇబ్బందులు తొలగి పోగలవని భావించబడుతున్నది. ఈ ముసాయిదా నివేదికను భారతప్రభుత్వం, ఎ. ఐ. బి. సి. డైరెక్టర్లమండలి ధృవపరచవలసి వున్నది. ఈ కర్మాగారానికి 600 లక్షల డాలర్ల ఖర్చుకాగలదని, దీనికి అయ్యే విదేశీ మారకద్రవ్యం ఖర్చులో సగం ఎ. ఐ. బి. సి. ఋణంగా ఇస్తుందని తెలుస్తున్నది. ఎరువుల ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభించిన తేదీనుంచి ఏడేళ్లపాటు కంట్రోలు తొలగించి, స్వేచ్ఛా వాణిజ్యానికి అనుమతించాలని కేంద్రప్రభుత్వం తీసుకున్న దైఖరి ప్రధాన పరిశీలనాంశమని తెలుస్తున్నది. కనీసం ఋణం కొనసాగే కాలానికైనా స్వేచ్ఛావాణిజ్యం వుండాలని ఎ. ఐ. బి. సి. కోరుతున్నది. తుదిస్వరూపం వచ్చే జనవరి నెలాఖరుకు లభ్యమవుతుంది.



ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఈ నెల 12వ తేదీన నాగార్జునసాగర్‌వద్ద జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగించిన దృశ్యం. రాష్ట్ర న్యాయ, దేవాదాయశాఖల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రధానమంత్రి ప్రసంగాన్ని తెలుగులోకి అనువదించారు. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డినికూడా ఈ చిత్రంలో చూడవచ్చు.

పాక్ విమానం భారత్‌చే కూల్చివేత

న్యూఢిల్లీ, డిసెంబర్ 16

భారత ప్రాంతంలోనికి చొచ్చుకువచ్చిన ఒక పాకిస్తానీ విమానాన్ని భారత వైమానిక దళం నేటి ఉదయం కూల్చివేసింది

ఇది లాస్టర్ విమానం దీనిని సాధారణంగా శత్రు ప్రాంతాలను పరిశీలించడానికి, ఫొటోలు తీయడానికి వినియోగిస్తారు దీనిపై పాకిస్తాన్ ప్రభుత్వం గుర్తులు ఉన్నాయి

అమృతసర్‌కు నైఋతిగానల భారత భూభాగంలో విమానం చొచ్చుకుని వచ్చింది. దీనిని స్క్వాడ్రన్ లీడర్ ట్రెవర్ కీలర్ కూల్చివేశారు. సెప్టెంబరు 3వ తేదీన చాంబ్—జౌరియన్‌రంగంలో పాకిస్తాన్ శాబర్ జెట్ విమానాన్ని మొదటిసారిగా కూల్చివేసిన ఘనత కీలర్‌కు దక్కింది.

నేడు కూల్చివేసిన పాకిస్తాన్ విమానం పైలట్ మరణించాడు. అంబాలా ఈ విమానంలో ఉన్న పాకిస్తాన్ సైనికాధికారి ఒకరు గాలిగుమ్మటంద్వారా క్రిందికి దిగగా, అతనిని నిర్బంధంలోకి తీసుకున్నారు.

కరీంగంజ్ సరిహద్దులో తూర్పు పాక్‌దళాల కాల్పులు

కరీంగంజ్, డిసెంబర్ 16 : తూర్పు పాకిస్తాన్ రైఫిల్‌దళాలు నేడు అస్సాంలోని కరీంగంజ్ పరిహద్దులోగల గోవిందపూర్ గ్రామంపై కాల్పులు కొనసాగించినట్లు ఇక్కడకు అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

భారత్ భూభాగంలోగల గోవిందపూర్ ప్రాంతంనుంచి ధాన్యం పంటలను కోసుకుని పోవడానికి గత మూడు రోజులనుంచి పాక్ గ్రామస్థులు తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళాల మద్దతుతో యత్నిస్తున్నారు.

ఇంతవరకు భారత పరిహద్దు దళాలు ఈ ప్రయత్నాలను నిమ్మ చేస్తూ వచ్చినవి.

ప్రస్తుతం లాలిలిల్లా— దూరబరి ప్రాంతం ప్రశాంతంగా ఉన్నట్లు ఈ వార్తలు తెలిపినవి.

జమ్ము-కాశ్మీర్‌లో పెక్కు చోట్ల అతిక్రమణలు

ముగ్గురు పాక్ సైనికులవధ

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 జమ్ము, కాశ్మీర్ రాష్ట్రంలోని కెరన్, తిత్వాల్, పూంచ్, మెంధార్ రంగాలలో ఉన్న భారతీయ చౌకీలపై పాకిస్తానీ సైనికులు ఈ నెల 13, 14 తేదీలలో గుళ్ల వర్షం కురిపించారు.

డిసెంబర్ 12వ తేదీన తిత్వాల్ రంగంలో భారతీయ గస్తీ బృందంపై పాక్ సైనికులు కాల్పులు జరిపారు. భారతీయ గస్తీ బృందం ఎదురు కాల్పులు జరుపగా ముగ్గురు పాక్ సైనికులు మరణించారు.

పాకిస్తాన్ శాబర్ విమానాలు నౌషేరా, అక్నూర్ రంగాలలో భారత ఆకాశ పరిధిని అతిక్రమించాయి. ఈ అతిక్రమణలు రెండూ డిసెంబరు 14వ తేదీన జరిగాయి. రెండు సందర్భాలలోనూ, మూడు నాలుగు విమానాలు అతిక్రమణకు ఒడిగట్టాయి

ఆ రోజునే శత్రువు గూడచారి విమానాలు బుర్కీకి నైఋతిగాగల భారతీయ చౌకీలపైగా ఎగిరాయి. ఈ అతిక్రమణలను గూర్చి ఫిర్యాదుచేయటం జరిగింది

ఇంతకుముందు రోజులలో వలెనే డిసెంబరు 13, 14 తేదీలలోకూడా లాహౌల్ పరగణాలోని భాసిన్, ఛోగ్రాయ్, బుర్కీ, ఫిరోజ్‌పూర్ హెడ్‌వర్క్స్, మందాత్ జిల్లాలు బాడ్, ఛోమ్‌కరన్, చున్నన్‌వాలా ఫజిల్కా ప్రాంతాలలో పెక్కు భారతీయ చౌకీలపై కాల్పులు జరిపారు.

రాజస్థాన్ రంగంలో మియాజలార్‌కు నైఋతిగాగల భారతీయ చౌకీలపై పాకిస్తానీ సైనికులు ఈ 13వ తేదీన తుపాకులతో కాల్పులు జరిపారు. గాద్రా రోడ్డుకు నైఋతిగాగల ప్రాంతంలో డిసెంబర్ 14వ తేదీన వారు కందకాలు త్రవ్వుకొంటం కనిపించింది.

— — :o:— —

శాంతియుతంగానే భారత్ పాక్‌ల మధ్య వివాదాల పరిష్కారం

జాన్సన్, అయూబ్‌ల సమిష్టి ప్రకటన: తాష్కెంట్ చర్చలకు అమెరికా తోడ్పాటు

వాషింగ్టన్, డిశంబర్—16

భారత్ పాకిస్తాన్‌ల మధ్యగల ప్రధానమైన విభేదాలన్నిటినీ శాంతియుతంగా పరిష్కరించుకోవాలని అంగీకరిస్తూ అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్సన్, పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ నిన్నరాత్రి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

భారత ఉపఖండంలోని పరిస్థితులు, తక్షణ సమస్యలకు వినియోగ పద్ధతులు, వృద్ధిగా మళ్లించ బడరాదని ఈ నాయకులిద్దరూ రెండు రోజుల చర్చల అనంతరం ఈ ప్రకటనలో తమ అభిప్రాయం వ్యక్తపరిచారు.

పాకిస్తాన్ సాంఘిక, ఆర్థికాభివృద్ధి పట్ల అమెరికా ఆసక్తి గురించి అధ్యక్షుడు శ్రీ జాన్సన్ ప్రస్తావించి, పాకిస్తాన్ పరిరక్షణ ప్రపంచ శాంతికి ప్రధానమైనదిగా అమెరికా పరిగణిస్తున్నదన్నారు.

పాకిస్తాన్ అమెరికాలో సన్నిహిత, సహకార సంబంధాలు ప్రామాణ్యాన్ని విశదీంచి ఈ లక్ష్యం కొనసాగాలనే తమ ప్రభుత్వం ఆకాంక్షిస్తోందని అధ్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్ పేర్కొన్నారు.

కాశ్మీర్ వివాదం గురించి జరిగిన పోరాటం విరమించాలని కోరుతూ భద్రతా మండలి 1965 సెప్టెంబర్ 20వ తేదీన చేసిన తీర్మానానికి మద్దతునిస్తూ ఆ సంయుక్త ప్రకటన పునరుద్ఘాటించింది.

ఆగ్నేయాసియాలో పరిస్థితిని గురించి నాయకులిరువురూ ప్రస్తావించి,ఆప్రాంతంలో పోరాటాలు శాంతియుతంగా పరిష్కారం కాగలవని ఆశాభావం వెలిబుచ్చారు.

ఉభయ దేశాల అధ్యక్షుల మధ్య చివరి సమావేశం నిన్నరాత్రి పుగంట సేపుజరిగింది.

పాకిస్తాన్ సందర్శించ వలసిందిగా శ్రీ జాన్సన్‌ను, శ్రీ అయూబ్‌ఖాన్ ఆహ్వానించినట్లు తెలుస్తున్నది. వారిరువురూ వైట్‌హౌస్‌లో పశ్చిమ వైపున లాలీ వర్గాల వైపు నడుస్తూండగా "మీరు పాకిస్తాన్ రావడానికి వీలు చేసుకోగలరని భావిస్తున్నాను"అని శ్రీ అయూబ్‌ఖాన్ శ్రీ జాన్సన్‌తో అన్నారు.

అధ్యక్షుడు శ్రీ జాన్సన్ పాకిస్తాన్ నాయకుని కౌగిలిలోకి సాగనంపారు. ఎట్టి వ్యాఖ్య చేయకుండా ఆయన తన కార్యాలయానికి తిరిగి వచ్చారు.

తాష్కెంట్ సమావేశం: జాన్సన్ ఆశాభావం

భారత్— పాకిస్తాన్ నాయకుల మధ్య వచ్చే నెలలో తాష్కెంట్‌లో జరిగే మహా సమావేశంలో ఆసియాలో శాంతికి, కాశ్మీర్ వివాదం పరిష్కారానికి దోహదకారి కాగలదని అధ్యక్షుడు శ్రీ జాన్సన్ నిన్న ఆశాభావం వ్యక్త పరిచారు.

అమెరికా పాకిస్తాన్‌ల అధ్యక్షుల మధ్య వైట్ హౌస్‌లో రెండు రోజుల చర్చల ముగిసిన అనంతరం నిన్న అధికార ప్రతినిధి అధ్యక్షుడు శ్రీ జాన్సన్ అభిప్రాయమను వెల్లడించారు. త్వరలో పాకిస్తాన్ నాయకుడు, భారత ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి గారల మధ్య జరిగేసమావేశాన్ని అమెరికా సమర్థిస్తున్నట్లుగా

(మిగతా 5 వ పేజీలో)

శాస్త్రి బర్మా పర్యటన కార్యక్రమం

న్యూఢిల్లీ, డిసెంబర్ 16 : శాస్త్రి, నెవిన్‌ల మధ్య రంగూన్‌లో చర్చలు డిసెంబర్ 21, 22 తేదీలలో రెండుదఫాలుగా జరుగుతాయని ప్రధాని శాస్త్రి బర్మా పర్యటనను గురించి నేడిక్కడ ప్రకటించబడిన వివరాలవల్ల తెలుస్తున్నది.

ప్రధాని శాస్త్రి డిసెంబర్ 20 వ తేదీ ఉదయం కలకత్తానుంచి రంగూన్ బయలుదేరి, సాయంకాలం 3 గంటలకు రంగూన్ చేరుకుంటారు.

ఆరోజు సాయంకాలం నాలుగుగంటలకు శ్రీ శాస్త్రి బర్మా విప్లవమండలి అధ్యక్షుడు నెవిన్‌ను కలుసుకుంటారు. సాయంకాలం జనరల్ నెవిన్ శ్రీ శాస్త్రి గౌరవార్థం విందు చేస్తారు.

డిసెంబరు 21 ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి మృతవీరుల స్మారకస్థంభంపై పుష్పగుచ్ఛాన్ని సమర్పిస్తారు. శాస్త్రి—నెవిన్‌ల మధ్య లాంఛనప్రాయమైన చర్చలు ఆరోజు ఉదయం 9—12 గంటల మధ్య జరుగుతాయి.

సోమర్ సెట్ మామ్ మృతి: సుప్రసిద్ధ బ్రిటిష్ రచయిత

నైస్, డిసెంబర్ 16: ప్రఖ్యాత బ్రిటిష్ రచయిత సోమర్ సెట్ మామ్ నేటి ఉదయం ఇక్కడి స్వగృహంలో కాలధర్మం చెందారు.

శ్రీ మామ్ గత శనివారం నుంచి ఇక్కడి ఆంగ్లో—అమెరికన్ ఆసుపత్రిలో అస్వస్థత స్థితిలో ఉన్నారు.

శ్రీ మామ్ మరణించారన్న విషయాన్ని లయన పార్టీదర్శి శ్రీ అలాన్ సెరెల్ వెల్లడించారు.

శ్రీ మామ్‌ను ఆఖరు క్షణంలో ఆసుపత్రినుంచి ఆయన స్వగృహానికి తీసుకొని వచ్చామని, అక్కడనే స్థానిక కాలమానం ప్రకారం ఉదయం లయిదు గంటలకు ఆయన కన్నుమూశారని శ్రీ సెరెల్ చెప్పారు.

అంత్యక్రియలు బహుశా రేపు జరుగుతాయని ఆయన అన్నారు. మామ్‌కు కార్యదర్శిగా 36 సంవత్సరాల నుంచి తాను పని చేస్తున్నానని, మామ్ యిప్పుడు మరణించారంటే లాయ నమ్మలేకుండా ఉన్నానని ఆయన అన్నారు.

అంత్యక్రియలలో పాల్గొనడానికి శ్రీమామ్ బంధువులలో ఎవరైనా ఫ్రాన్సుకు రాగలరని తాను భావించడంలేదని ఆయన చెప్పారు.

మామ్‌జీవిత సంగ్రహం

ప్రఖ్యాత నవలా రచయిత, నాటక రచయిత, కథా రచయిత అయిన విలియం సోమర్‌సెట్ మామ్ వ్రాసిన పుస్తకాలు మూడు లక్షలతో కొన్ని లక్షల కాపీలు అమ్ముడు పోయాయి. అయినా తాను "కథకుడను" మాత్రమేనని ఆయన చెప్పుకొనేవారు.

ఒక మంచి కథను హృద్యంగా రాయడం, వ్యంగ్యంగా చెప్పడం ఆయనలోని ప్రత్యేకత.

శ్రీ మామ్‌కు 80 సంవత్సరాలు వచ్చేసరికి, 30 నాటకాలను, పెక్కు నవలలను, చిన్న కథల సంపుటాలను వ్రాసారు ఇతిహాసను వెలువరించారు.

శ్రీ మామ్ 1874 జనవరి 25వ తేదీన పారిస్‌లో బ్రిటిష్ దంపతులకు జన్మించారు. ఇంగ్లాండ్, జర్మనీలలో విద్యాభ్యాసం చేశారు. వైద్య వీణను కూడా అభ్యసించి, వైద్యుని అర్హతను పొంది కూడా ఆ వృత్తిని చేపట్టలేదు.

1916లో శ్రీ మామ్‌లేడీ వెల్‌కమ్ అనే వితంతువును వివాహం చేసుకొన్నారు. 1929లో ఈ వివాహ సంబంధం తెగిపోయింది. శ్రీమతి మామ్ 1955లో మరణించింది. వారికి ఒక కూతురున్నది. ఆమె పేరు ఎలిజబెత్.

తూర్పు పాకిస్తాన్‌లో తుఫాను భీభత్సం

10వేలమంది మరణించినట్టు అనధికారుల అంచనా

కరాచీ, డిసెంబరు 16

తూర్పు పాకిస్తాన్ తీరంలోని చిటగాంగ్, కాక్సాబజారు ప్రాంతంలో నిన్నటిరోజున వెనుతుఫాను ఫలితంగా పదివేల నుంచి 15 వేలమంది వరకు మరణించి వుంటారని, గాయపడిడంగాసి జరిగి వుండవచ్చునని భావిస్తున్నట్టు అనధికార వర్గాలద్వారా తెలియవచ్చింది

దీనికి సంబంధించిన అధికారికమైన అంచనాలు ఇంకా అందకపోయినప్పటికీ, ఈ తుఫాను బాధితులసంఖ్య పదివేలకు తక్కువ వుండబోదని తూర్పుపాకిస్తాన్ వార్తాపత్రికలు పేర్కొన్నవి.

ఒకదీవిలో పదివేలమందివరకు మరణించి వుంటారని భయపడబడుతున్నట్టు ఒక దాక దినపత్రిక పేర్కొన్నది.

గంటకు 100 మైళ్ల వేగంతో తుఫాను గాలులు తీర ప్రాంతాన వీచాయి. మూడు గంటల సేపు తుఫాను గాలులు వీచాయి.

గత మే నెలలో సంభవించిన తుఫానులో 17 వేల మంది మరణించారు.

తుఫానుకు గురి అయిన ప్రాంతానికి తూర్పు బెంగాల్ గవర్నర్ వెళ్లారు.

పాక్, చైనాల చర్యల దృష్ట్యా అప్రమత్తత అతి ముఖ్యం

— ప్రధాని శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 16:

పాకిస్తాన్‌తో సమస్యలు ఒకవైపు తీవ్రంగా వుంటుండగానే, మరొకవేపు చైనీయుల ప్రమాదం నానాటికీ హెచ్చుతున్నందున దేశం సదా అప్రమత్తతతో వుండాలని ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అన్నారు.

ప్రస్తుతం దేశం అతిక్లిష్టపరిస్థితిలో మనుగడ కొనసాగిస్తున్నదని, ఎప్పుడు ఏమి జరుగుతుందో చెప్పలేమని రైల్వే అధికారులు వారి పతిమణుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ శాస్త్రి అన్నారు.

చైనీయుల ఉనోభావాలు ఏమిటో చెప్పటం అలివుర్లభం. ప్రస్తుతానికి వారుదురాక్రమణధోరణిలోనే వున్నారు. మనం పరిహద్దుపై ఎటువంటి చర్యలు తీసుకొనక పోయినప్పటికీ చైనీయులు చీటికీమాటికీ మన భూభాగాన్ని అతిక్రమిస్తూనే వున్నారు.

ఈ సూచనలు శుభప్రదంకావు. దేశం అప్రమత్తతతో వుండాలి అని ప్రధాని ప్రకటించారు.

తాము త్వరలో చర్చలకై తాష్కెంట్‌కు వెడుతున్నామనీ, ఈ చర్చలు ఫలప్రదమైనవే అయినంతమాత్రం ఏమీ సంతోషించ వలసినదేనని ప్రధాని అన్నారు. అయితే సమితిలో పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్ చేసిన ప్రసంగంబట్టిచూస్తే ఆయనకు శాంతి కావాలనేభావం వున్నట్లు ఎవరూ భావించరు. అయితే తాష్కెంటుచర్చల సమయంలో పరిస్థితి మెరుగుకావచ్చును.

"మనకు శాంతికావాలి. ప్రపంచంలో శాంతిస్థాపనే మన ధ్యేయం. అయితే మన సార్వభౌమత్వాన్ని ఐక్యతను లక్షించుకోవాలి. పాకిస్తాన్‌తో సత్సంబంధాలనే మనం కోరుతున్నాము" అని ప్రధాని ప్రకటించారు.

విశేషమైన సేవచేసి దేశరక్షణలో రైల్వేలు అందరి మన్ననలను పొందాయని ప్రధాని అన్నారు.

ఈ సమావేశంలో రైల్వే మహిళల కేంద్ర సంఘం అధ్యక్షురాలు శ్రీమతి జె. కృపాలసింగ్ ప్రధానికి జాతీయ రక్షణనిధికై 101000 రూపాయలు సమర్పించారు.

జెమిని - 6 భూమికి రాక

హేస్టన్, డిసెంబర్ 16 : అమెరికా ప్రయోగించిన జెమిని—6 ఉపగ్రహం నిర్ణీత సమయం ప్రకారము నేడు భారత కాలమాన ప్రకారము రాత్రి 8.59 గంటలకు క్రిందికి దిగింది.

బ్రిటన్‌తో ఘనా దౌత్య సంబంధాలు రద్దు

అక్రా, డిసెంబర్ 16 : రొడీషియా సమస్యపై బ్రిటన్‌తో ఘనా దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకొన్నట్లు అధ్యక్షుడు క్వామె ఎన్‌క్రుమా నేడు నేషనల్ అసెంబ్లీలో ప్రకటించారు.

సమితిలో అయూబ్ అనుచిత ప్రసంగం

రక్షణమంత్రి చవాన్ విమర్శ

అంబాలా, డిసెంబర్ 16 పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ మొన్న ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధుల సభలో నూర్లాగుతూ భారత్‌పట్ల వెల్లగక్కిన అక్కసు పాకిస్తాన్ పాలకుల అజ్ఞానానికి, ఎగిరదిగాలేదని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న ఇక్కడ పేర్కొన్నారు. ఉభయ దేశాలమధ్య శాంతి స్థాపనకు ప్రస్తుతం జరుగుతున్న కృషికి అయూబ్ ప్రసంగం అంగుళంగాలేదని రక్షణ మంత్రి విమర్శించారు,

యుద్ధ విరమణ జరిగినంత మాత్రాన ఉదాసీనంగా వుండవలదని, రక్షణ కృషిని రెట్టింపు చేయవలసిందనీ శ్రీ చవాన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రక్షణ కృషి సంబంధంగా ఏర్పాటైన సభలో శ్రీ చవాన్ ప్రసంగించారు

ఇటీవల జరిగిన పోరాటాల సందర్భంలో పంజాబ్ ప్రజలు, సాయుధ దళాలకు అందచేసిన అపూర్వమైన సహకారానికి పంజాబ్‌కు వారిని రక్షణ మంత్రి ప్రశంసించారు

మాతృదేశ రక్షణకై దేశాలు అన్నిటి సహకారంతో పోరాడి, పంజాబ్ పరిహద్దులలో అనుపులు బాయడం భారత చరిత్రలో అద్వితీయమైన విషయమని శ్రీ చవాన్ పేర్కొన్నారు. ఈ వీరుల సమ రక్తంతో భారత చరిత్రలో స్వర్ణాధ్యాయాన్ని వ్రాశారని. భావితరాల వారికి అది ఒక పాఠం కగుండని శ్రీ చవాన్ మిగిలారు.

పాకిస్తాన్ దాడి అనంతరం సమభారతం అవిభక్తమయినదని అన్నారు. పాకిస్తాన్ పరిస్థితులు భారతదేశంలో అపూర్వమైన ఐక్యత ఏర్పడిందని, అన్నారు.



ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నాగార్జునసాగర్ డాము స్థలంవద్దకు రాగానే వేలాది కార్మికులు ఆయనకు జయ జయ ధ్వనాలతో స్వాగతమిచ్చినప్పటి దృశ్యం. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి డాక్టర్ కె. యల్. రావు గారలను కూడా ఈ చిత్రంలో చూడవచ్చు.

ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ

నోటీసు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము నందు ప్రథమ వార్షిక కాన్వొకేషన్ 5—2—1966 తేది శనివారం సా 5 గంటలకు, హైదరాబాదు—30, రాజేంద్రనగర్, యూనివర్శిటీ ఆవరణలో జరుగు సం. 1965 మార్చి/ఏప్రిల్ నుండి ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ వారిచే జరుపబడిన ఫైనల్ డిగ్రీ పరీక్షలలో విజయసూచిపొందిన అభ్యర్థులందరు యీ కాన్వొకేషనులో పాల్గొనుటకు అర్హులు. ఈ కాన్వొకేషనులో, స్వయముగా లేక పరోక్షముగా తమ పట్టమును పొంద నుద్దేశించిన అభ్యర్థులు, నిర్ణీత ఫారములో తమ దరఖాస్తులను, నిర్ణీత రుసుము (స్వయముగాగాని, లేక నజిఆర్డరు ద్వారా గాని చెల్లించవలెను.) చెల్లించి పొందిన రసీదుతో సహా, రిజిస్ట్రార్ ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్శిటి, కాంప్లస్‌మీ, "దిల్‌కుష్" హైదరాబాద్—4 వారికి, 1-4-1966 తేదీ నాటికిగానిలేక అరతేదు ముందుగాని చేరునట్లు పంపవలెను.

1966 జనవరి 14వ తేదికి తర్వాత లేక దరఖాస్తులు నిరాకరింపబడును. కనుక అభ్యర్థులు తమ దరఖాస్తులను శీఘ్రముగా పంపకోరబడెను నది. ఇందుకొరకు అచ్చువేయబడిన దరఖాస్తు ఫారములను యూనివర్శిటి ఆఫీసు నుండి స్వయముగా గాని లేక పోస్టుద్వారా గాని పొందవచ్చును. దరఖాస్తు ఫారంకొరకు వ్రాయు ప్రతి ఉత్తరముతోనే స్వంత అడ్రసు వ్రాయబడి, సాధారణ పోస్టు ద్వారా పంపవలసి యుండిన యెడల 15 పైసల స్టాంపు అంటించి మరి జవాబు జతపరిచి పంపవలెను.

స్వంత చిరునామా వ్రాసి, స్టాంపులంటించి వికవరుజతపరచని ఉత్తరములు గమనించబడవు.

స్వయముగా మరియు పరోక్షముగా పట్టములు పొందకోరు అభ్యర్థులకు ప్రత్యేక ఫారములు లభించును. కనుక అభ్యర్థులు ధర వాస్తులు పంపునపుడు, వారు పట్టమును స్వయముగా లేక పరోక్షముగ పొంద కోరుటను విశదముగా తెలుపవలెను.

ఎం. శ్రీరాములు,
రిజిస్ట్రార్

బాంక్ ఆఫీస్ హామాజీగూడ 'కృష్ణ' హైదరాబాద్ 4
7—12—1965

పుస్తకాలు

సినిమా, నాటకాలు, స్త్రీలకు ఉపయోగపడు పుస్తకాలు కలవు. రాయితీలు ప్రకటించబడినవి.
INDIA BUTTON COMPANY
Bara Bazar, Calcutta—7.

అనంతపురం ఫారెస్టు డివిజను

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వేలం నోటీసు

ఇందుమూలమున యావన్మందికి తెలియజేయడం నిమిత్తం, అనంతపురం ఫారెస్టు డివిజనుకు సంబంధించిన పాత ట్యాంక్ రోడ్ జీపు, అనంతపురంలోని ఫారెస్టు ఆఫీసువారియందు గాని లేక వారిచే నియమింపబడిన వారియందు గాని అనంతపురంలోని ఫారెస్టు ఆఫీసు లోపల 27—12—65 తేదిన మధ్యాహ్నం 1 గంటకు బహిరంగముగా వేలం వేయబడును. సవాలుదార్లు ఇరవై సిరిసులు అనంతపురం జిల్లా ఫారెస్టు ఆఫీసులోగాని లేక అనంతపురం జిల్లా ఫారెస్టు ఆఫీసులోగాని లేక పోస్టుద్వారానైనా తెలిసికోవచ్చును. నేరుగానైన లేక పోస్టుద్వారానైనా తెలిసికోవచ్చును.

(సం) యం. శ్రీరాములు, బి ఏ.
అటవీశాఖాధికారి, అనంతపురం.

చర్మవ్యాధులచే

బాధపడువారికి ముఖ్య విషయం:

మా ప్రధాన వైద్యులు

ఆర్. శంకరనారాయణన్, B.A;BL

ప్రసిద్ధ సిద్ధవైద్యులు చర్మవ్యాధుల నివారణలు ఈ క్రింది కేంద్రములకు వస్తున్నారు. తామర,తెల్ల మచ్చలు,చిడుము,సవాయి పగ్గైరా వ్యాధులుగలవారు నేటి పంచవటిని బొమ్మ ఔషధములు పుచ్చుకొనండి.

తీరువరం : 18 డిసెంబరు : షణ్ముగా నివాస్ హోటల్; తాడేపల్లిగూడెం : 19 డిసెంబరు : శాంతినివాస్, రైల్వేస్టేషన్‌వద్ద : రాజమండ్రి : 20 డిసెంబరు, శాంతినివాస్, మైన్‌రోడ్; కాకినాడ : 21 డిసెంబరు, ఉడిపి లాడ్జి, తిలక్ వీధి; విశాఖపట్నం : 22 డిసెంబరు, హోటల్ కర్రంగ్.

ANANDA VAIDYASALAI, PALNI (S.I.)

గుడివాడ మునిసిపాలిటీ

ప్రకటన

తేదీ 30—11—65వ తేది గల గుడివాడ మునిసిపల్ కౌన్సిలు వారియొక్క నెం. 429 గల తీర్మానములు నమోదరించి ది. 1—4—66 తేదీ నుండి దిగువ పేర్కొనబడిన వస్తువులు అమలు జరుపుటకు 1965 సం.పు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము యొక్క 81వ సెక్షన్ నమోదరించి యీ నోటీసు ప్రచురించడమైనది. [illegible] ప్రస్తుతము అమలులోనున్న వృత్తివస్తువులు, జంతువులు మరియు వాహనములు విధింపబడియున్న పన్నులు, మామూలు పన్నులు అమలుకువచ్చు తేదీ నుండి రద్దు చేయబడి ఇందుమూలముగా తెలియజేయబడెనైనది. ఈ ప్రకరణ తేదీ నుండి నెల రోజుల లోపల ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము ప్రకారము ది 1—4—66 తేదీ నుండి విధింపబడునున్న పన్నుల విషయములో ఆక్షేపణలు, అభ్యంతరములు దాఖలయైనచో మునిసిపల్ సెక్రటరీ మరియు స్పెషల్ ఆఫీసరుగారికి దాఖలు చేయవలయు [illegible] తీర్మానములు నిరాకరింపబడును ఇందుకు ముఖ్యముగా గిమ్మంబలన్న మొత్తము అమలు నందున్న పన్నులు అర్థ సంవత్సరమునకు వర్తించుచున్నవి కావున ది 1—4—66 [illegible] అమలునకు వచ్చు పన్నులు సంవత్సరమునకు గ్రహించవలయును

1. 1965 సం ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టముయొక్క సె 103 మరియు రెండవ షెడ్యూలు రూల్ 21 నమోదరించి గుడివాడ మునిసిపల్ [illegible] జంతువులు, వాహనములు మరియు ఒండ్లకు విధింపబడు సంవత్సరపన్నులు

	వాహనములు, జంతువులు పన్నులు			ఒక్కొక్క జంతువునకు గాని, వాహనమునకు గాని, బండికి గాని 1—4—1966 నుండి ప్రతి ఒక్క సం నకు ఎధింపవలు పన్ను
1	2			3
[illegible]	స్ప్రింగులతోగాని, స్ప్రింగులు లాగ యుపయోగపడే ఇతర ఉపకరణములతో నిర్మింపబడి ఒకటి గాని అంతకు మించి గాని జంతువుచే లాగబడు నాలుగు చక్రముల వాహనము ఒక్కటికి			రూ. 30/—
2.	స్ప్రింగులతో గాని లేక స్ప్రింగులు లాగ ఉపయోగపడే ఇతర ఉపకరణములతో నిర్మింపబడి యొకటిగాని లేక అంతకు మించిగాని జంతువుచే లాగబడు రెండుచక్రముల వాహనము ఒక్కటికి.			రూ. 10/—
3	ప్రతి సైకిల్ రిక్షా ఒకటికి.			రూ. 12/—
4.	ప్రతి సైకిల్ లేక స్కైస్కిల్ ఒకటికి.			రూ. 4/—
5	ఎల్లల పెరాంబ్యులేటరు లేక గోకార్టు కాసిటువంటి వస్తువులతో గాని, లేక స్ప్రింగులలాగ ఉపయోగపడే ఇతర ఎరికరములుగల ఇతరవాహనము ఒకటికి.			రూ. 6/—
6	ప్రతి ఎనుగు ఒకటికి.			రూ. 24/—
7	ప్రతి ఒంటె ఒకటికి.			రూ. 12/—
8	ప్రతి గాడిద ఒకటికి.			రూ. 1/—
9	ప్రతి గొర్రె ఒకటికి.			రూ. 1/—
10.	ప్రతి పంది ఒకటికి.			రూ. 1/—
11	ప్రతి కుక్క ఒకటికి.			రూ. 1/—

2 వృత్తి పన్నులు:— 1965వ సంవత్సరము ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టముయొక్క సెక్షను 96 మరియు రెండవ షెడ్యూలు రూల్ 17 (2) నమోదరించి వ్యక్తులపైనగా, మరియు కంపెనీలపైనగా సంవత్సర ఆదాయముమీద విధింప బడవలసిన వృత్తి పన్నులు

తరగతి	సంవత్సరాదాయము				పన్ను
1	2.				3.
1	రూ 30,000	మించిన			రూ. 250
2	రూ 26,000	"	రూ. 30,000	మించని	రూ. 220
3	రూ 24,000	"	రూ. 26,000	"	రూ. 200
4.	రూ 22,000	"	రూ. 24,000	"	రూ. 170
5	రూ 20,000	"	రూ. 22,000	"	రూ. 160
6	రూ 18,000	"	రూ. 20,000	"	రూ. 150
7	రూ 16,000	"	రూ. 18,000	"	రూ. 140
8	రూ 14,000	"	రూ. 16,000	"	రూ. 130
9	రూ 12,000	"	రూ. 14,000	"	రూ. 100
10	రూ 9,600	"	రూ. 12,000	"	రూ. 70
11	రూ 7,200	"	రూ. 9,600	"	రూ. 50
12	రూ 6,000	"	రూ. 7,200	"	రూ. 30
13	రూ 3,600	"	రూ. 6,000	"	రూ. 16
14	రూ 2,400	"	రూ. 3,600	"	రూ. 8
15	రూ 1,200	"	రూ. 2,400	"	రూ. 4

గుడివాడ మునిసిపల్ ఆఫీసు, తే 11—12—65.

(సం.) యన్. రంగారావు,
సెక్రటరీ అండ్ స్పెషల్ ఆఫీసరు, గుడివాడ మునిసిపాలిటీ, గుడివాడ.

క్రీడారంగం:

రుతీఫ్ ట్రాఫీ ఫైనల్:

దక్షిణమండలం జట్టు ఎన్నిక

హైదరాబాద్, డిసెంబరు 16: డిసెంబరు 24, 25, 26, 27 తేదీలలో మద్రాసులో రుతీఫ్ ట్రాఫీకై సెంట్రల్ జోనితో ఫైనలుపోటీ జరుగ నున్న దక్షిణమండలం క్రికెట్ జట్టుకు ఎమ్. ఎస్. జయసింహ నాయకుడుగా నిర్ణయమైనారు.

సెలక్షన్ కమిటీవారు ఎన్నిక చేసిన పదిహేను మంది (ప్రథమ 14 మందిని నిర్ణయించారు. జయసింహ (కెప్టెన్), పటౌడి నవాబ్ ఆఫ్ ఉజ్జైన్, సయీద్ అహ్మద్, ఆటమ్ అక్కి—హైదరాబాద్.

వి. సుబ్రహ్మణ్యం, బ్రిజ్జు, చంద్రశేఖర్, కుందరన్, ఉదయాచంద్రశాంత్—మైసూర్.

పి. కె. బెల్లియప్ప, పి. బి. బిల్లాసింగ్, ఎస్. వెంకటరాఘవన్ (నెల్లూరు).

పి. కె. ఘాస్కార్ — కేరళ.

ఆంధ్రప్రాంతం నుంచి ఎవ్వరినీ సెలక్షన్ కమిటీ తీసుకోలేదేమ.

ఈ జట్టుకు పుణలం లమ్మద్ చేసే బరుగా వ్యవహరిస్తారు.

సెంట్రల్ జోన్ ఆటకు క్రింది ఆట గాళ్లు నిర్ణయమైనారు :

సంజ్రేకర్ (కెప్టెన్), పార్కార్, దురాని, హనుమంతసింగ్, పి. శర్మ, ఘుర్జాన్, రాజ సింగ్, సి. జి. జోషి—రాజస్థాన్.

వి. పింజ్రికర్, పి. ఎస్. భాటే—బిలాస్పూర్, కె. వి. ఆర్. మూర్తి, మనూర్ హాలీమ్, ఎల్. హజారియా, కె. బిస్టి—ఉత్తరప్రదేశ్ వి. జగ్దేల్—మధ్యప్రదేశ్.

గుంటూరులో క్రికెట్ పోటీలు

ఒంగోలు జట్టుపై గుంటూరు జట్టు గెలుపు

గుంటూరు, డిసెంబరు 15—ఇక్కడ జరుగుతున్న గోపరాజు ప్రసాద్ స్మారక క్రికెట్ పోటీలలో గుంటూరు హిందూ కళాశాల జట్టు నిన్న ఒంగోలు క్రికెట్ క్లబ్ జట్టును తొమ్మిది వికెట్ల తేడాతో వోడించింది.

స్కోరు : ఒంగోలు జట్టు : 31 వోవర్లలో 84 పరుగులు, గుంటూరు జట్టు 15.1 వోవర్లలో 86 పరుగులు.

మరొక పోటీలో ఏలూరు XI జట్టు, బందరు సివిల్ ఇంజనీరింగ్ కళాశాల జట్టుపై 177 పరుగులతో వోడించింది.

ఏలూరు జట్టులోని వెంకటరావు సెంచరీ సాధించాడు.

స్కోరు : ఏలూరు 8 వికెట్లకు 241 పరుగులు (డిక్లేర్), బందరు—27.3 వోవర్లలో 64 పరుగులు.

అంతర్విశ్వవిద్యాలయ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

ఆంధ్రజట్టు పేర్లు ప్రకటన

విశాఖపట్నం, డిసెంబరు 16—డిసెంబరు 17 వ తేదీనుంచి పూనాలో జరిగే అంతర్విశ్వ విద్యాలయ వెయిట్ లిఫ్టింగ్, శరీర సౌష్ఠవ పోటీలలో పాల్గొనే ఆంధ్ర విశ్వ విద్యాలయం జట్టులోని వారి పేర్లను ఇక్కడ ప్రకటించారు.

ఒ. వెంకటేశ్వరరావు (రంగరాయ వైద్య కళాశాల, కాకినాడ—కెప్టెన్), కె. మధుసూదనరావు, ఎస్. రవీంద్రబాబు (గుంటూరు వైద్య కళాశాల). పి. రామం, కె. శామ్యూల్, అశోక్ చంద్, ఎల్. శేషగిరి (ఎ. యు. కళాశాలు, వాల్తేరు), వి. వి. చి. నరసింగరావు, వి. రామమోహనరావు (వి. ఎస్. ఆర్. కళాశాల, తెనాలి), ఎం. ఎ. జీన్ (వి. ఆర్. ప్రభుత్వ కళాశాల, కాకినాడ), ఎస్ వర్రప్రసాదరావు (ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, కాకినాడ) కె. హరీంద్రనాథ్ (ఎస్. ఆర్. ఆర్. ప్రభుత్వ కళాశాల, విజయవాడ), కె. రఘుపతి (మిగెన్ ఎ. వి. ఎస్. కళాశాల, విశాఖపట్నం).

క్రికెట్ : సుంగంబాకం జట్టు గెలుపు

గుంటూరు, డిసెంబరు 16—గోపరాజు ప్రసాద్ స్మారక క్రికెట్ పోటీలలో పుద్రగు సుంగంబాకం స్పోర్ట్స్ క్లబ్ జట్టు నిన్న క్వార్టర్ ఫైనల్స్‌లో గుంటూరు వైద్య విద్యార్థుల జట్టును ఆరు వికెట్లతో వోడించింది.

స్కోరు : గుంటూరు 80 పరుగులు (మురళి నుండరం—18, ఖాన్—18, రమణ 17 కు 6, రంగన్ 27 కు 2.)

సుంగంబాకం—నాలుగు వికెట్లకు 84 పరుగులు.

గుంటూరులో వాలీబాల్ శిక్షణ శిబిరం

డిసెంబర్ 17 నుంచి జనవరి అయిదవ తేదీవరకు గుంటూరులో వాలీబాల్ ఆట గాండ్రకు శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తారు. ఆంధ్రలోని వాలీబాల్ సంఘాలు అర్హులయిన ఆటగాండ్రను ఈ శిబిరానికి పంపవచ్చును. శ్రీ ఎస్. కోదండరామయ్య శిబిరానికి అధ్యక్షుడు వహిస్తారు.

ఆటగాండ్రు గుంటూరు అర్బంలో పెట్ట మూడవ లైనులోగల గుంటూరు రిక్రియేషన్ క్లబ్‌లో ఆంధ్ర వాలీబాల్ సంఘం కార్యదర్శిని కలుసుకోవచ్చునని కార్యదర్శి శ్రీ టి. రత్నయ్య ప్రకటిస్తున్నారు.

జాపీ పాకెట్ రేడియో

జపాన్‌పాకెట్ రేడియో సృష్టి. షెడ్డకేడియో పరిశ్వసించుము. ట్రాన్సిస్టర్స్, కాయిల్సు, గ్యారంటీ. ఇపాస్ తయారు. పదుమూడు సంగీతం వినవచ్చును. స్థానికంగా ప్రసారం కేంద్రాలు నినవచ్చును. పాటలును, వినుటకు సిద్ధముగా ఎంచబడును. బ్యాటరీలతోనే పనియును. సైజు చిన్నది. బరువు లేదు. 3 యేండ్లు గ్యారంటీ. నెం. TP —88 వెల. రు. 35. వి. పి. పి. ఛార్జీలు రు. 4; రేడియో కేస్ రు. 5.



ATLAS LIT. Co. (DAP-88)
P.O. Box 1329, DELHI-6.

దండకారణ్య-బలంగీర్-కిరిబురు రైల్వే ప్రాజెక్టులు

టెండరు నోటీసు

No KB/63/65
తేది 10—12—1965

కొత్తపంచ— బైలాడిల్ల నూతన రైల్వే రైల్వే మార్గము నిర్మాణము పంచగ్రామముగా "కోరాపుట్ వద్ద ఎలక్ట్రికల్ పవర్‌హౌజ్ మెయిన్స్ ఏర్పాటు చేయుట, అదనపు సిబ్బంది గృహములకు, సర్వీస్ భవనములు, వగైరాలకు ఇంటర్నల్ ఎలక్ట్రికల్ ఇన్‌స్టలేషన్స్ ఏర్పాటు చేయుట"కు అనుభవము గల ఎలక్ట్రికల్ కంట్రాక్టర్లు నుండి నిర్ణీత ఫారములలో సీలు చేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండరుతోపాటు డిపాజిటు చేయవలసిన ధరావతుసొమ్ము : రు. 2,128/—

టెండరుతో పాటు చెల్లించవలసిన సెక్యూరిటీ డిపాజిటు : రు. 532/—.

2. టెండర్లను 20—1—1966 తేది మధ్యాహ్నం 3—00 గం.ల వరకు అందుకొనబడి అదేరోజు సాయంత్రము 3—30గం. లకు ఈ క్రింది సంతకముదారుని కార్యాలయములో తెరవబడును.

3. టెండరు డాకుమెంట్లు కావలసిన వారు వాటి ఖరీదు రు 10/— (పది రూపాయలు మాత్రము) చీఫ్ కాషియర్, డి. బి. కె. రైల్వే ప్రాజెక్టులు, వాల్తేరు ఆర్.ఎస్ వద్దనుండి పొందవలెను. పోస్టు ద్వారా కావలసిన వారు పోస్టు ఖర్చు రు 12/— అదనముగా పంపవలెను.

వయస్సు : 18 యేండ్లకుపైన 28 యేండ్లకు లోపలను, 1—7—1965 తేదీ నాటికి ఉండవలెను. పొడవు వయోపరిమితి యందు తగ్గింపులు పొందు నర్హములకు చెందిన వ్యక్తుల వివరములు కమిషన్‌వారు "అభ్యర్థుల అనుభవపత్రములు,వగైరా" యందు ప్రచురింపబడియున్నది.

ఫీజు : చెల్లించవలసిన ఫీజు రు. 10. యుద్ధములో పనిచేసినవారు (బి. ఎస్. ఎ. యందు పనిచేసినవారితో సహా), మరియు ఆంధ్రప్రదేశ్‌నందలి షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులు, ఏజన్సీప్రాంతము లోని ఆదిమనివాసుల తెగలకు చెందినవారు ఈ ఫీజు చెల్లింపనక్కరలేదు.

జీతముస్కేలు: రు. 250—15—400.

దరఖాస్తు ఫారమును మరియు పూర్తి వివరములను సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాద్‌వారికి పై ఉద్యోగముపేరు తెలియపరుచూ వ్రాసి పంపవచ్చును. ఇట్లు వ్రాయునపుడు అసిస్టెంటు సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌వారికి చెల్లింపబడుచున్న రు. 0.50 పై. విలువగల క్రాస్డ్ ఇండియన్ పోస్టల్ ఆర్డరును స్వంత అడ్రసు వ్రాసి 0—25 పైసల స్టాంపు అంటించిన 25CM X 10CM కవరును జతపరచి పంపవలెను. నిరర్థపరిచిన పత్రములలో పంపిన అభ్యర్థులు గమనించబడవు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

ప్రకటన నెం. (41) 1965-66

సరాసరి రిక్రూట్‌మెంటుద్వారా ఆంధ్రప్రదేశ్ ఎలెక్ట్రికల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ సర్వీసునందు 12 మంది జూనియర్ ఇంజనీర్లను (ఇలెక్ట్రికల్ కమ్యూనికేషన్స్) నియమించుట కై 12—1—1966 తేదీ సా. 5 గంటలవరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ పన్నెండు ఖాళీలలో, 4 ఖాళీలు తెలంగాణా ప్రాంతములో 15 యేండ్ల నివాసార్హతగల అభ్యర్థుల కు. కేటాయింపబడినవి.

అర్హతలు : కేంద్ర ప్రభుత్వ చట్టము లేక రాష్ట్ర ప్రభుత్వచట్టము లేక స్టేట్ చట్టము ప్రకారం లేక పదరు చట్టము క్రింద ఇండియాలో స్థాపించబడిన లేక అనుబంధము చేయబడిన యూనివర్శిటీనుండిగానిలేకయూనివర్శిటీ (గాయిట్సు కమిషన్ అంగీకరించిన ఇన్‌స్టిట్యూషన్‌నుండిగాని పొందిన టెలికమ్యూనికేషన్ బి. ఇ. డిగ్రీ లేక అందుకు సమానమైన (ఇండియన్ లేక విదేశీయ) అర్హతలు పొందియుండవలెను.

వయస్సు : 18 యేండ్లకుపైన 28 యేండ్లకు లోపలను, 1—7—1965 తేదీ నాటికి ఉండవలెను. పొడవు వయోపరిమితి యందు తగ్గింపులు పొందు నర్హములకు చెందిన వ్యక్తుల వివరములు కమిషన్‌వారు "అభ్యర్థుల అనుభవపత్రములు,వగైరా" యందు ప్రచురింపబడియున్నది.

ఫీజు : చెల్లించవలసిన ఫీజు రు. 10. యుద్ధములో పనిచేసినవారు (బి. ఎస్. ఎ. యందు పనిచేసినవారితో సహా), మరియు ఆంధ్రప్రదేశ్‌నందలి షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులు, ఏజన్సీప్రాంతము లోని ఆదిమనివాసుల తెగలకు చెందినవారు ఈ ఫీజు చెల్లింపనక్కరలేదు.

జీతముస్కేలు: రు. 250—15—400.

దరఖాస్తు ఫారమును మరియు పూర్తి వివరములను సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాద్‌వారికి పై ఉద్యోగముపేరు తెలియపరుచూ వ్రాసి పంపవచ్చును. ఇట్లు వ్రాయునపుడు అసిస్టెంటు సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌వారికి చెల్లింపబడుచున్న రు. 0.50 పై. విలువగల క్రాస్డ్ ఇండియన్ పోస్టల్ ఆర్డరును స్వంత అడ్రసు వ్రాసి 0—25 పైసల స్టాంపు అంటించిన 25CM X 10CM కవరును జతపరచి పంపవలెను. నిరర్థపరిచిన పత్రములలో పంపిన అభ్యర్థులు గమనించబడవు.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, డిసెంబర్ 16: శ్రీ. జయ ప్రకాశరావు అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజి హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	
2. చిన్న జొన్నలు	
3. పచ్చ జొన్నలు	
4. పసుపు	100—135
5. కందులు	80—86
6. ఎర్రపెసలు (చిన్నవి)	78—80
7. పెసలు	90—91
8. మినుములు	79—80
9. అలసలు	
10. శనగలు	115—155
11. ఉలవలు	62—65
12. బెల్లము	43—305
13. మిర్చి	180—305
14. చింతపండు	150—265
15. ఉల్లిగడ్డ	23—32
16. గోధుమలు	130—140
17. ఎర్ర గోధుమలు	115—120
18. పుక్క గోధుమలు	115—120
19. కుసుమలు	103—106
20. నువ్వులు	170—205
21. జిలకర పలుపు చిన్నది.	128—131
22. జిలకర పలుపు పెద్దది	160—170
23. ఆముదాలు	105—110
24. ప్రత్తి గింజలు	68—71
25. మంచినూనె	
26. పెద్ద కందిపప్పు	115—119
27. చిన్న కంది పప్పు	105—109
28. పిచ్చపప్పు	95—103
29. పెసరపప్పు	114—117
30. శనగపప్పు	
31. సింగపప్పు	110—122
32. అంకపప్పు	
33. ఖనియాలు	160—210
34. ఇతాకాయ	110—115

వెండి మార్కెట్

హైదరాబాద్, డిసెంబర్ 16: సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం, నగలు, సిద్ధిఖాయాబ్ బజార్, హైదరాబాద్, ఫోన్ నెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 310—00
2. వెండి 10 గ్రాములు రు 3—15

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, డిసెంబర్ 16:

వెండి కిలోగ్రాం	రు. 317—00
వెండి చిల్లరధర 10 గ్రాములు	రు. 3—20

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100కిలోగ్రాములు కొత్త	రు. 317—00

వేరుశనగకాయలు

బోల్టు 80 కిలోగ్రాములు సహిరీయర్	
కొత్త ఎలూరు	రు. 110—00

అముదం.

—100 కిలోగ్రాములు	
తిరువత్తూరు	రు. 280—00

కొబ్బరినూనె

స్పెషల్ ఎం. ఎస్	రు. 94—50
ఆరోవ	రు. 93—50
రాజా	రు. 93—50

వేరుశెనగపిండి

27 కిలోల బస్తా	రు. 38—25

—:o:—

తణుకులో ప్లీడరు గుమాస్తాకు జైలుశిక్ష

తణుకు, డిసెంబరు 16—స్థానిక ప్లీడరు గుమాస్తా ఒకరికి ఈ నెల 13 వ తేదీన (ప్రిన్సిపల్ జిల్లా మున్సిఫ్ శ్రీ బి. పాండురంగారావు బి. పి. సి. 228 సెక్షన్ ప్రకారం 15 రోజులు విడిగ్రేదు విధించారు. కోర్టు వరండాలో గట్టిగా మాట్లాడిన కారణంగా నుద్దాయికి శిక్ష విధించినట్టు తెలుస్తున్నది. శిక్ష విధించబడిన గుమాస్తాను, ఇతర ప్లీడరు గుమాస్తాలు ఊరేగింపుగా సబ్‌జైలు వరకు తీసుకు వెళ్లారు.

గుమాస్తాల సంఘం సమావేశమై ఈ శిక్ష న్యాయ విరుద్ధమని తీర్మానించింది. శిక్ష విధింపబడిన గుమాస్తా జామీనుపై విడుదలైనారు. (స్వ.వి.)

సభలు - సమావేశాలు

శ్రీ మెహర్‌బాబా నామప్రచారానికి శ్రీయుతులు స్వామి సత్యప్రకాశ ఉదాసీన్, ఎన్. ధర్మారావునాయుడు 18వ తేదీ గుంటూరు వస్తారు. 18, 19 తారీఖులలో గుంటూరులో, పెదకాని సెంటర్లలో కార్యక్రమం నిర్వహిస్తారు. విజయవాడ సూర్యారావుపేటలో శ్రీ కోదండ రామాంజనేయస్వామివారి ఆలయమువద్ద 19వ తారీఖునుండి 15 రోజులు ప్రవచనం రాత్రి 8 గంటలకు హరికథాగానములు జరుగుతాయి. కార్యక్రమాలు సమాప్తమయేలోగా జనవరి శ్రీ ఆచార్య పెద్ది శ్రీ రామశర్మ భాగవతులకు సత్కారం జరుగుతుంది.

* * *

విజయవాడ పూర్ణాసంపేటలో 17 వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు కాంగ్రెసు సేవా దళానికి సిటీ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రావు ప్రసంగాలు చేస్తారు.

* * *

విజయవాడ శ్రీ కాకరపర్తి భావనారాయణ కళాశాలలో అయిదవ క్విజ్ సమావేశం 17 వ తారీఖు సాయంత్రం 6.30 గంటలకు జరుగుతుంది. గవర్నమెంటు ఆయుర్వేద కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ టి. రంగయ్య ప్రసంగిస్తారు.

రాజధాని వార్తలు

"సదా అప్రమత్తులై వుండాలి"

ప్రజలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రత్యేకప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 15 : బ్రహ్మణ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలు నిర్విఘ్నంగా కొనసాగింపబడనిమిత్తమును ప్రజలు అనుకూలపు సంప్రదింపులతో నిర్విఘ్నంగా అప్రమత్తులై వుండవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రజలు సమిష్టిత్వంతో పనిచేయాలి, అల్లరి, వ్యవసాయం, పారిశ్రామిక రంగాలకు ఆటంకాలు ఏర్పడనీ, శాంతియు అభివృద్ధికి సహకరించుటంతో తోడ్పడాలని ఢిల్లీనుండి తిరిగివచ్చిన వెంటనే బొలారంలోని ఇ. ఎం. ఇ. కేంద్రంలో గ్రామీణ స్వచ్ఛంద దళిక్షణుల శిక్షణకేంద్రానికి ప్రారంభోత్సవంచేస్తూ, ముఖ్యమంత్రి అన్నారు.

సమాజ కార్యక్రమాలలో ప్రజలు పాలుపంచాలి. ఈ లక్ష్యం లోపించటం వలనే యింతవరకు యివి ప్రజల ప్రణాళికలు కాలేకపోయినవి.

దేశరక్షణకు విస్తృత దృష్టితో ఆలోచించాలి. దేశప్రజలందరకు సైనిక శిక్షణ యివ్వాలి. దీనివలన భవిష్యత్తులో ఎట్టి ఆటంకాలు వచ్చినా వారు తమప్రాణం చక్కగా నిర్విఘ్నంచేయుటకు వీలుకలుగుతుంది.

స్వయంపోషణోత్పత్తి వృద్ధిచేసేందుకు గ్రామీణులకు సహాయం చేయుటంతో గ్రామాణ స్వచ్ఛందదళ సభ్యులు ఎంతో తోడ్పడగలరు.

భారతభూభాగంపై పాకిస్తాన్ దుర్మార్గమణ జరిపిందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. దేశస్వాతంత్ర్యం, సమైక్యత కాపాడుకోవేందుకు స్వయంపోషకత్వం సాధించుకొని బలపడాలని అయన అన్నారు.

గ్రామాణ స్వచ్ఛందసేవాదళ పథకాన్ని విస్తృతంగాను, పటిష్టంగాను అమలుజరపాలని అంతకుముందు ఆయన పలువురువార్యాలలో రాష్ట్ర ఆర్థికమంత్రి డా. చెన్నారెడ్డి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు రక్షణ సమస్యత్వాన్ని చేకూర్చగలిగితే యీ పథకం జాలకు దీటింపంగా శాశ్వతవిధాన కాగలదని అర్థిమమంత్రి పేర్కొన్నారు.

ఈ కేంద్రం ప్రాధాన్యతను రాష్ట్ర పంచాయతీరాజశాఖమంత్రి డా. లక్ష్మీకాంత పయ్య వివరిస్తూ, వ్యవసాయోత్పత్తి పెంపుదల, పారిశ్రామిక ఉత్పత్తి పెంపుదల, సామూహికవిద్య రక్షణ కార్యక్రమాలు అనే చతుర్విధ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

శ్రీశైలం దేవస్థానం పునరుద్ధరణ కార్యక్రమము అయిదేళ్లనాడు జగద్గురు శృంగేరి పీఠాధిపతులచేత ప్రారంభింపబడినది. గనుక అక్కడి పునరుద్ధరణమయిన దేవాలయాలు అన్నింటికి స్వాములవారిచే కుంభాభిషేకము

'కలంస్నేహం'

స్విట్జాలిక బాపట్ల ఆగమనం

సూదాం డిసెంబరు 15—కేవలం ఉత్తర ప్రత్యుత్తరాలద్వారా (కలం స్నేహం) కలిగే స్నేహం [illegible] ప్రాంతీయ విభేదాలు లేకుండా అభిమానించగల అభిమానంగా [illegible] ఈ రోజు శుక్రవారం ఒక అపూర్వ సంఘటన నిరూపించింది.

స్విట్జర్లాండ్ కు చెందిన వ్యక్తిగా ప్రాంతవాసి కా[illegible] ఇప్పటికీ 11 సంవత్సరాల బాలిక [illegible] విమానంలో భారతదేశానికి వచ్చి [illegible] ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 12 సంవత్సరాల బాలుడు చిరంజీవి [illegible] హాడలను వెళ్లింది.

ప్రైవేట్ స్విట్జర్లాండ్— జనీవా బులివిజన్ కార్పొరేషన్ చిన్న 'క్రిస్టోఫర్' పోటీలో ఈ అమ్మాయి బహుమతి గెలుచుకొంది. 'క్రిస్టోఫర్ అనే ఆటలో పుదుచేరిలో జరిగిన ఈ పోటీకి భారత శేషాద్రి పోయి బాపట్ల ఆసుపత్రిలో చికిత్స పొందు బాలుడు శ్రీ వెంకయ్యను చూడాలనేదే నా 'క్రిస్టోఫర్' అని ప్రాపించింది. కొంత కాలం గా ఆ అమ్మాయి శ్రీ వెంకయ్య "కలం స్నేహితు [illegible] తన కల నిజం చేసుకోవాలనికి ఆ అమ్మాయి [illegible] పుడు పాటపాటనిని ఇక్కడికి వచ్చింది

పోటీ కార్యక్రమం తిలకించిన ఇద్దరు వ్యక్తులు ఈ అమ్మాయి భారతదేశం రావటానికి అయిన ఖర్చులు భరించి తమ ఉదారతను ప్రకటించారు. బాపట్ల ఆసుపత్రిలోని క్షయకిరణాలాబొరేటరీ విభాగానికి ఈ అమ్మాయికి స్వాగతం యిచ్చి బాపట్లకు తీసుకువెళ్లింది. ఈ నెల 26 న స్వదేశానికి వెళ్లిపోతుంది.

—:o:—

బర్మా నుండి తరలిన విదేశీయులు

అందులో భారతీయులు 128500 మంది

రంగూన్ డిసెంబర్ 15 : నేడు అంటిన కడపటి సమాచారం బట్టి, 1963 ఏప్రిల్ 26 నుంచి డిసెంబరు 30, 1965 వరకు మొత్తం 128,500 మంది భారతీయులు బర్మాను శాశ్వతంగా వదిలి వదలి పోయినట్లు తెలుస్తోంది.

ఇదే కాలంలో, దేశం వదిలి వెళ్లిపోయిన విదేశస్థుల సంఖ్య 147,980 అని తేలింది. వీటిలో 12 676 మంది పాకిస్తానీలు. 2,329 మంది చైనీయులు, 4,475 మంది ఇతర దేశాలకు చెందినవారు ఉన్నారు.



ఈ నెల 11వ న హైదరాబాద్‌లో బ్రహ్మానందరెడ్డి బహిరంగసభలో ప్రధాని శ్రీ లాల్ బహదూర్ ప్రసంగిస్తున్న దృశ్యం. చిత్రంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, మేయర్ శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి గారలనుకూడా చూడవచ్చు.

హనోయ్ విద్యుచ్ఛక్తి కేంద్రం విధ్వంసం

ఉత్తర వియత్నాం రాజధాని పరిసరాలపై భారీ ఎత్తున అమెరికా విమాన దాడులు

సైగాన్, డిసెంబర్ 16 :

హనోయ్ నగరానికి హైఫాంగ్ రేవుకు ప్రాణాధారమైన పరిపర పారిశ్రామిక మండలంపైన, అమెరికన్ విమానాలు నిన్న తొలిసారి దాడి జరిపి అపారనష్టాన్ని కలిగించాయి.

ఈ ప్రాంతాలపైన ఇంతకు పూర్వం దాడులు జరుగలేదు. ఉదాంగిని విద్యుచ్ఛక్తి కేంద్రాన్ని ధ్వంసం చేసినట్లు అమెరికన్ సైనిక అధికార ప్రతినిధి పేర్కొన్నారు. అమెరికన్ వైమానిక దళానికి చెందిన థుండర్—105 థండర్ చీఫ్ ఫైటర్ విమానాలు ఈ దాడిలో పాల్గొన్నాయి.

ఈ విద్యుచ్ఛక్తి కేంద్రం హైఫాంగకు 14 మైళ్ళు, హనోయ్‌కి 63 మైళ్ళ దూరంలో ఉన్నది. హనోయ్— హైఫాంగ్ ప్రాంతానికి ఇంత సమీపంలో బాంబు దాడి జరగటానికిదే ప్రథమం.

ఆ విద్యుచ్ఛక్తి కేంద్రంలో పనిచేసే 550 మందికి అపాయం కలిగి ఉండవచ్చని అధికార ప్రతినిధి పేర్కొన్నారు.

ఈ దాడి ఫలితంగా ఆ కేంద్రంలో విద్యుదుత్పాదక యంత్రాలు ధ్వంసమైనాయి. సమ్మెలానికి విద్యుచ్ఛక్తి, కరవాలు విరిచి పోయి ఉంటాయని అయన పేర్కొన్నారు. హనోయ్, హైఫాంగ్ నగరాలు విద్యుచ్ఛక్తి సరఫరాకై ఈ కేంద్రంపై ఆధారపడి ఉన్నాయి.

వాషింగ్టన్ : కిస్మస్ పండుగ సందర్భంగా ఉత్తర వియత్నాంపై అమెరికా విమాన దాడులను నిరవధికంగా నిలిపివేయరాదని జాన్సన్ ప్రకటన లేదు మన్నట్లు, టోక్యో పత్రిక ప్రకటించిన వార్త నిజం కాదని అధికార ప్రతినిధి పేర్కొన్నారు.

క్రిస్మస్ విందు

న్యూఢిల్లీ, డిసెంబర్ 15 : బ్రిటనులోని వృద్ధుల పేరుగల వారు, క్రిస్మస్ పండుగ లోజరు, భారతదేశంలోను తదితర దేశాలలోను 10,000 మందికి విందులు కావలసిన సొమ్మును పంపింది.

నిరాశ్రయులైన 60,000 మంది వృద్ధులకు క్రిస్మస్ పండుగదినాన, భోజన పదార్థం కలుగజేసే ప్రయత్నంలో భాగంగా, ప్రస్తుతం ఈ సొమ్ము పంపబడిందని బ్రిటిషు సమాచార సంస్థ, ఒక పత్రికా ప్రకటనలో తెలియ జేసింది.

ఈ సొమ్ము ఫలితంగా ఆ కేంద్రంలో పనిచేసే సిబ్బంది కూడా ఆనందిస్తారు.

శ్రీ సుబ్రహ్మణ్యం వాషింగ్టన్ యాత్ర

వచ్చేవారం ఆరంభంలో సంభవం

వాషింగ్టన్, డిసెంబర్ 16 : అమెరికా వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఆర్విల్ ఫ్రీమన్ ఆహ్వానాన్ని పురస్కరించుకొని, భారత ఆహార శాఖామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం వచ్చే వారం ఆరంభంలో అక్కడకు బయలుదేరి కొంటున్నారు.

భారతదేశపు ఆహారపుటవసరాలనుగురించి ఆహార ధాన్యాల సరఫరాలోను, భారతలో వ్యవసాయరంగం ఆధునికీకరణలోను అమెరికా సహాయాన్ని గురించి శ్రీ సుబ్రహ్మణ్యం అక్కడ చర్చలు జరుపుతారు.

శ్రీ సుబ్రహ్మణ్యం కార్యక్రమానికి ఇంకా తుదిరూపాన్ని యివ్వలేదు. బహుశా ఈ వారాంతంలో తుది కార్యక్రమాన్ని ప్రకటిస్తారు.

భారత్ కృషి : న్యూయార్క్ టైమ్స్ ప్రశంస

ఇదివరకు ఉండగా ప్రస్తుత ఆహార పరిస్థితిని ఎదుర్కొనడానికి, వ్యవసాయాన్ని ఆధునికీకరణ చేయడానికి భారత్‌లో జరుగుతున్న కృషిని గురించి న్యూయార్క్ టైమ్స్ విలేఖరి జేమ్స్ రెస్టన్ ప్రశంసాపూర్వకంగా వ్రాశారు.

ఆహార ధాన్యాల విషయమై భారత్ తిరగకు చెప్పుకో దగిన కృషి చేస్తోంది అని అయన పేర్కొన్నారు.

శ్రీ రెస్టన్ ఈ వార్తను న్యూఢిల్లీ నుంచి పంపించారు. 'మద్రాసుకు చెందిన ప్రముఖ వ్యక్తి శ్రీ సుబ్రహ్మణ్యం నాయకత్వాన, వ్యవసాయ రంగంలో విప్లవాన్ని సాధించడానికి భారతదేశం నేడు పడుతోంది. ఈ ప్రయోగం నేటి ప్రపంచంలో ఒక అద్భుతమైన విషయం అగుంది.'' అని కూడా అయన పేర్కొన్నారు.

వాషింగ్టన్ పోస్టు పత్రిక కూడా భారత్ కృషిని కొనియాడుతూ నిన్న ఒక సంపాదకీయాన్ని ప్రాసింది.

పై ఏడాది ఎరువుల లోటు ఉండదు

సుబ్రహ్మణ్యం వివరణ: విదేశ ద్రవ్యం కేటాయింపు ఉండగలదని ఉద్ఘాటన

న్యూఢిల్లీ, డిసెంబరు 16—అధికోత్పత్తికి ఎరువులు కీలకమైన పదార్థాలు. దీనిని గుర్తించి ప్రభుత్వం 1966—67 సంవత్సరంలో ఎరువుల దిగుమతికి విదేశీ మారక ద్రవ్యం కేటాయింపు అన్నింటి కన్నా ముఖ్యమైన అంశంగా భావించి చేయాలని నిశ్చయం తీసుకున్నదని పై ఏడాదికి ఎరువుల సరఫరా ఎలావుంటుందో అనే సంశయం ఇక తొలిపోయినట్లే నని కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీసుబ్రహ్మణ్యం నేడు పార్లమెంట్ వ్యవసాయ పథక కీలకోద్యోగుల సమావేశంలో వివరించారు.

10, నుంచి 15 శాతం దాకా, ఎరువుల కేటాయింపుకు ఎక్కువ చేయాలన్న సూచనని పురస్కరించుకుని పిటిని విమాత్రం రద్దు కాకుండా చూడాల్సిన అవసరత కూడా వున్నది. లేకుంటే సాంద్ర వ్యవసాయమూ, దానివలన ఇతర ప్రాంతాల సేద్యము కూడా దెబ్బతిన వచ్చును. అని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

''సాంద్ర వ్యవసాయ పథకం క్రింద మన్న జిల్లాలు ఈ సంవత్సరానికి గురి అయ్యాయి. వీటి సమస్యల పరిశీలన జరిపించాల్సిన్నది వా వుద్దేశంలో అతి ముఖ్యమైన సంగతి.''

పరపతి పొందిన రైతులు కష్టమ పరిస్థితుల కారణంగా తమ కార్యక్రమాలను నూతులు త్రవ్వే కార్యక్రమాన్ని మానుకోకుండ చూడాలి.

''రైతులకు పరపతి లభ్యం కావడానికి ముందు వారు ఆ యంత్రాలంలో గల 'జగు' కారణంగా అనేక రకాల సేద్యములను పెట్టుకొని పైకాన్ని ఖర్చు చేసుకోవాల్సిన అవసరం వస్తుందని'' అంటూ శ్రీ సుబ్రహ్మణ్యం ''అయితే పరపతికి సహకార సంఘాలకన్నా వేరైన ఎద్దతి కూడా పరోక్షంగా లేదని'' పేర్కొన్నారు.

పోతే ఈ సహకార సంఘాలు అన్ని ప్రాంతాలలో సమంగా లేవు. అంచేత ఇతర మార్గాల ద్వారా అప్పులు సమంగా పంపిణీ అండజేయడానికి కూడా యోచన చేయాలి. లేకపోతే రైతులకు పని కుంటుపడి పోతుంది. అని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 16—పార్లమెంటు బడ్జెటు సమావేశాలు, ఫిబ్రవరి 14 నుంచి, మే 1వ న తేదివరకు జరుగుతాయి ఏప్రిల్ 1 నుంచి, రాజ్యసభ సమావేశాలు తాత్కాలికంగా కొన్ని వారాలు వాయిదా పడతాయి. ఆ సమయంలో ఆ సభకు ద్వైవార్షిక ఎన్నికలు పూర్తి కాగవు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు

రెండవ వారి టెండరు నోటీసు

ఈ క్రింద సమాచారంలో పేర్కొనబడిన పనికి గోదావరి బ్యారేజి [illegible] ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయం వారిచే టెండర్లు ఆహ్వానించబడుతున్నవి. టెండర్లు డి. 10—1—1966 పొద్దుటి గం. 3—00 వరకూ ఒకటవ తరగతి కాంట్రాక్టర్ల నుండి టెండర్లు కోరబడుతున్నవి. అదేరోజు గంటలు 3—15 లకు టెండర్లు తెరువబడును.

వ. నం.	పని పేరు	టెండరు ఫారం ఖరీదు	ఇయర్నెస్ మనీ	కాంట్రాక్టు పూర్తి చేయు కాలం
1.	కాకరపర్తి మధ్యమేరువు కెనాలు నెం. 2 బ్రాంచి ఎక్స్టెన్షన్ 240 మీటరు [illegible] ఉండే జట్టీ స్ట్రక్చర్ [illegible] పని [illegible]	[illegible]	రూ. 3,010 [illegible]	[illegible]

(1) టెండరు షెడ్యూళ్లను పరిశీలించి, పనులు గోదావరి హెడ్‌వర్క్స్ డివిజను సూపరింటెండింగ్ ఇంజనీరు వారి ఆఫీసులో వెళ్లియగాని లేదా పి. డబ్ల్యు. డి. III OR. హెడ్ క్రింద గోదావరి హెడ్‌వర్క్స్ డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయంలో ఆఫీసు పనివేళలలో [illegible] టెండర్ షెడ్యూళ్ల పొందవచ్చును.

(3) టెండర్లు పొమ్ము గమ్మడమంటు వారి క్రింద పేర్కొనబడిన [illegible] బ్యాంకులో గాని రెవిన్యూ డివిజన్ క్రింద పేర్కొంటి పనులు కలవారు టెండరు పెట్టే [illegible] టెండరు పెట్టవలయును.

(4) టెండరు షెడ్యూళ్లు 12—1—1966 తేదీ నుండి పై కార్యాలయము నుండి పొందవచ్చును.

(5) టెండరు షెడ్యూళ్లను సరిభాగ్యులు తి 10—1—1966 లోపల గోదావరి హెడ్‌వర్క్స్ డివిజనుకు చేరవలెను. జరుగకి చేరినచో భరభాగ్యులు లెక్కలో కి రావు

(6) ఏ పద్ధతులలోను టెండరు షెడ్యూళ్ల [illegible] ఒప్పదు

(సం.) వి. శేషాచార్,

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, గోదావరి హెడ్‌వర్క్స్ డివిజను, రాజమండ్రి



జీవితం నేటికాలానికి అతిమహా పాత్రమైన కలయిక హెర్క్యులిస్‌కే కాదు దాని వ్యాంత దాదునికి కూడా వివాహము నడిచిన వార్షికోత్సవము!

మీరు హెర్క్యులిస్‌ను కొంటే, అది మీ జీవితపు జాగర్తాలా ఆగును సంవత్సరాలు గడుస్తూన్న కొద్దీ మీ జీవితములో పరిస్థితులు మారుతాయి....ఉద్యోగంలో ప్రవృద్ధులు లభిస్తాయి మీ పిల్లలు పెరిగి పెద్దవారౌతారు. పెండ్లిచేసికొని నేరోతోడు కాపురం పెడతారు. కాని మీ హెర్క్యులిస్ ఎప్పుడూ మీ తగ్గరే ఉంటుంది. ఎప్పుడూ మంచి పరిస్థితులలోనే ఉంటుంది

టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా, అంబత్తూరు - మద్రాసు 53

హెర్క్యులిస్

సైకిల్‌కంటె ఎక్కువైనది జీవితకాలపు నేస్తము.

("ప్రాప్రయిటర్స్ : ట్యూబ్‌యిన్ వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాస్)

దక్షిణాఫ్రికాపై అన్ని విధాలైన ఆంక్షలు

భద్రతా మండలికి సర్వ ప్రతినిధి సభ సిఫారసు

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, డిసెంబర్ 16 :

దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న జాతివివక్ష విధానాన్ని నిలిపి సర్వ ప్రతినిధి సభ నిన్న ఖండిస్తూ, ఈ విధానం అంతర్జాతీయ శాంతికి ప్రమాదకరమని పేర్కొన్నది. దక్షిణాఫ్రికాపై అజేశక పూర్వకమైన విశ్వ జనీనమైన ఆంక్షలను విధించవలసిందిగా భద్రతా మండలికి ఈ సభ వారు సిఫారసు చేశారు

ఇందుకు సంబంధించిన ఒక తీర్మానాన్ని దక్షిణాఫ్రికాతో వాణిజ్యంలో పాల్గొనే ప్రధాన మైన దేశాలు బలపరచకపోవడంతో, సర్వ ప్రతినిధి సభ చర్య ప్రభావం తగ్గిపోయినదని దవుత్య పరిశీలకులు భావిస్తున్నారు.

తీర్మానంపై జరిగిన వోటింగులో బ్రిటన్, ఫ్రాన్సు అమెరికా, జపాన్‌లు పాల్గొనలేదు. దక్షిణాఫ్రికా పోర్చుగల్‌లు వ్యతిరేకంగా వోటు చేశాయి. వెక్కం 16 దేశాలు వోటింగుకు హాజరు కాలేదు 80 దేశాలు మాత్రం అనుకూలంగా వోటు వేశాయి.

దక్షిణాఫ్రికాపై ఆంక్షలను విధించే సమస్య గత్యంతరికి రాజ్యాల బృందంలో చిలికలు పడ్డాయి డెన్మార్క్, స్వీడన్‌లు, ఈ తీర్మానం లోని అని అంశాలను తాము ఆమోదించలేమని చెప్పాయి. మొదటి సారిగా తీర్మానానికి అనుకూలంగా వోటు చేశాయి. సిగిలిస్ గార్డికి [illegible] పైకి వోటు చేయగా, పోర్చుగల్ వోటింగులో పాల్గొనలేదు.

పోర్చుగల్ పాలనలో వున్న మూడు ఆఫ్రికన్ రాజ్యాలు విముక్తి పొందే నిమిత్తం పోర్చుగల్‌పై బాహ్య ఆంక్షలను విధించాలని కోరుతూ ఆఫ్రో, ఆసియన్ రాజ్యాలు చేసిన ప్రతిపాదన సమితి ధర్మకర్తృత్వ వర్గం పరిశీలనకు పంపింది

అజాద్ తూర్పు బెంగాల్ ఉద్యమం

పోలీసులచే సోదాలు : రేడియోల స్వాధీనం

కరిమ్‌గంజి, (అస్సాం), డిసెంబరు 15—తూర్పు పాకిస్తాన్‌లోని సిల్హెట్ జిల్లాలో పలు ప్రాంతాలలో ఇంటింటికి పోలీసులు 500 రేడియో సెట్లను స్వాధీన పరచుకొన్నారు. ఆజాద్ తూర్పు బెంగాల్ రేడియో ప్రసారం అసమ్మతిని చేయకుండా ఈ చర్య తీసుకోటం జరిగిందని తెలుస్తోంది.

గతవారం, తూర్పు బెంగాల్ విప్లవ సమితి పంపిణీ చేసిన పోస్టర్లను, కరపత్రాలను వెతికి స్వాధీనం చేసుకునేందుకు సిల్హెట్ పట్టణంలో 20 ఇళ్లను పోలీసులు సోదా చేశారని కూడ వార్తా పత్రికలు అందించి.

సేనానులకు ఖడ్గబహుమతి

అంబాలా, డిసెంబర్ 15 : ఇక్కడ, రక్షణ సామగ్రుల ప్రచారం చేయటానికి జరిగిన ఒక ప్రదర్శనలో రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్‌కు పంజాబ్ ముఖ్యమంత్రి, శ్రీ రామ్‌కిషన్, హోం మంత్రి శ్రీ ఝండాసింగ్ ఖడ్గాలు బహూకరించారు.

వెంటనే రక్షణ మంత్రి, ఆ ఖడ్గాలను పక్కనే ఉన్న లెఫ్టినెంట్ జనరల్ హర్ బక్షీసింగ్ (జనరల్ ఆఫీసర్ కమాండింగ్—ఇన్ చీఫ్, వెస్టర్న్ కమాండ్)కు ఒకటి, స్థానిక దళాధిపతి ఎయిర్‌మార్షల్, అర్జున్ సింగ్‌కు మరొక ఖడ్గాన్ని బహూకరించి "భారతదేశ ఖడ్గహస్తం" అనదగిన పంజాబ్ రాష్ట్ర ప్రజల నుండిఖడ్గాలను బహుమతి పొందటానికి మీరు అత్యధిక అర్హత కల వారు అని ప్రశంసించారు.

సరిహద్దు పొడవునా పాక్ సేనల కవ్వింపు చర్యలు

ప్రమాదభరితంగా వున్నందుకు భారత్ ఆందోళన: కరాచీకి నిరసన

న్యూఢిల్లీ, డిశంబరు 16 :

భారత్ - పాకిస్తాన్ సరిహద్దు పొడవునా పాకిస్తాన్ సేనలు ప్రమాదభరితంగా జరుపుతున్న కవ్వింపు చర్యలు మితి మీరడంవల్ల భారతప్రభుత్వం తన తీవ్రఆందోళనను వ్యక్తం చేసింది.

ఈ మేరకు ఒక లేఖను ఇక్కడి పాకిస్తాన్ హైకమిషనర్‌కు నిన్న అందజేశారు. ఇలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడ్డ చెబుతుపనిందిగా పాకిస్తాన్‌కు పదే పదే చెప్పవలసి వస్తున్నందుకు తాము చింతిస్తున్నామని లేఖలో తెలిపారు.

నవంబర్ 20, డిసెంబరు 6 తేదీల మధ్య పాకిస్తానీయులు అస్సాం తూర్పుపాకిస్తాన్ సరిహద్దులో పెక్కు కవ్వింపు చర్యలు జరిపినందుకు భారత గట్టి నిరసనను తెలియజేసింది. పాకిస్తానీ దళాలు, దుండగులు భారత భూభాగంలోనికి అక్రమంగా ప్రవేశించారని, తుపాకులు తూసి కాల్పులు జరిపారని, పశువులను అపహరించుకొని పోయారని, భారత జాతీయులను కూడా అపహరించారని, భారతీయులకు చెందిన అపార ధాన్యాలను లూటీ చేశారని భారత్ ఈ లేఖలో వివరించింది.

గారో కొండ జిల్లాలోని అక్షిపూర్‌సుంచి నవంబర్ 23 న తేదీన అపహరించుకొని పోయిన నుంగ్గురు భారత జాతీయులను (ఒక స్త్రీతో సహా) వెంటనే అప్పగించాలని, పాకిస్తానీయులు ఎత్తుకుపోయిన ఆహారధాన్యాలకు, పశువులకు నష్టపరిహారాన్ని చెల్లించాలని భారత్ కోరింది.

వింత శిశువు

గుణ్టూరు, డిసెంబరు —16 స్థానిక నర్సింగ్ హోంలో ఒక స్త్రీ గుర్భకోశంలో మృతిచెందిన వింత శిశువును శస్త్ర చికిత్సచేసి బయటికి తీశారు. ఈ శిశువుకు ఒకే శరీరం, రెండు తలలు, నాలుగు కాళ్ళు, నాలుగుచేతులు ఒకటి మేనలలుమాదిగా ఉంది. జనం తండోపతండాలుగా వచ్చి మృత శిశువును చూచి వెడుతున్నారు. (స్వ. వి.)

క్రొత్తది!

తలనొప్పా? రొంపా? ఫ్లూ?

అవెదన్®

avedan analgesic tablets APAR — अवेदन

అద్భుతమగు 'ఎపెప్'తో త్వరగా, సురక్షితముగా, నిశ్చయముగా తగ్గిపోవును



అవెదన్ అధునాతన మైనది. దీనిని వాడి చూడండి. తల నొప్పి, పంటి పోటు, నడ్డి నొప్పి, కండరములు నొప్పి, రొంప, ఫ్లూ మరియు బాధగానుండు రోజులలోను శీఘ్రమైన, చాలా సేపువుండే నివారణకు అవెదన్ స్క్వాబ్ వారిచే తయారైన బిడివడి.



అవెదన్ సాటిలేనిది! ఇది అద్భుతమగు ఎపెప్‌తో సురక్షితముగా, శీఘ్రముగా, ప్రభావముగా బాధను నివారించు ఇతర ఔషధములను కలిపి తయారు చేయబడినది.

అవెదన్ నిరపాయమైనది, ప్రభావమైనది, అలవాటు అవనిది, తక్షణము స్వీకరించుటకు వీలైన బాధ నివారిణి.

వెలాదు 1-2 బిళ్ళలు

బిళ్ళకు ఇంచుమించు 8 పైసలు మాత్రమే!

అవెదన్®

పారాబాయ్ కెమికల్స్

MT SQUIBB®

నిమిషాలలో పనిచేయునను విశ్రాంతి గంటల కొలది వుంచును!

®ఒ ఎం పి పి నాకి తిత్తరయిన ట్రేడ్ మార్కు. దీని వుపయోగించుటకు ఇ పి పి వారి కి రైసెన్సు యివ్వబడినది.

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. మార్గశిర బహుళ దశమి శుక్రవారం

1965 సం. డిసెంబరు 17 శుక్రవారం తిథి : రా. 12—18; వర్జ్యం : ప. 8—22; దుర్ముహూర్తం : సా. 4—19 మొదలు 5—55 వరకు.

1965 సం. డిసెంబరు 18 శనివారం తిథి : ఏకాదశి: రా. 11—52; వర్జ్యం : ప. 8—15; దుర్ముహూర్తం : ప. 1—56 మొదలు 3—33 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పరవర యప్రియము తన మనంబునకును దా
కొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముంతెల్సిన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామ సం. మార్గశిర బహు దశమి శుక్రవారం

వైజ్ఞానిక చరిత్రలో పర్వదినం

—:o:—

విజ్ఞాన శాస్త్రం సహాయంతో మానవుడు మరో విజయాన్ని సాధించాడు. అంతరిక్షంలోనికి రెండు వ్యోమ రథాలను పంపి, వాటితో వైదిక, లేక స్థావరాన్ని ఏర్పాటు చేసే యత్నంలో కృతార్థుడైనాడు. ఈ విజయాన్ని అమెరికా సాధించడంవలన ప్రజాస్వామ్యంలో విజ్ఞాన శాస్త్ర మహాత్మ్యం యొక్క లక్షణంకూడా విదితం అవుతున్నది. ఈ అంతరిక్ష స్థావర నిర్మాణ ప్రయత్నాన్ని యథాప్రకారంగా నిర్వహించడానికి అమెరికా పూర్వంకూడా ఒకటి రెండు ప్రయత్నాలు ప్రయోగ రూపంలో చేసి ఉంది. కాని అవి పూర్తిగా విఫలం కాలేదు. 1965 ఆగస్టులో జెమిని-5 ను అంతరిక్షంలోనికి పంపినప్పుడు జరిపిన ప్రయోగం సఫలంకాకపోయినా, అందులోని వ్యోమగాములు రాకెట్ ముందు పోతున్న వ్యోమనౌకలో పెట్టుకొని "రాకెట్"తో సాన్నిహిత్యం ఏర్పాటన చెయ్యడం కోసం ప్రయత్నం చేసి కృతకృత్యులైనారు. అయితే ఇప్పటి ఈ ప్రయోగం, ఈ సాధన, ఈ విజయం అటువంటిదికాదు. ఇవి యుదాత్తాలు. ఈ నెల 4 వ తేదీన అమెరికా జెమిని-7 ను అంతరిక్షంలోనికి పంపించింది. అది రెండు వారాల కార్యక్రమం. ఈ లోగా ఇప్పుడు జెమిని-6 అంతరిక్షంలోనికి పోయింది. ఈ రెండూ ఇప్పుడు ఏక కక్ష్యా గతాలు కావడమే గాక, ఒక సందర్భంలో 5-6 అడుగుల సమీపంగా ఏకస్థం అయినాయి. ఇదిఅపూర్వవిజయం.

ఇప్పుడు ఇది సాధ్యమైనా అదంతో మానవుడు చంద్రమండలంలో ప్రవేశించడానికి దారి తక్కి పెట్టుతున్నది. "చంద్ర మండలంలో ప్రవేశించే యత్నంలో మానవుడు ఇంకో అడుగు ముందుకు వేశాడు" అని అమెరికాఅధ్యక్షుడు శ్రీజాన్సన్ అన్నారు.

ఇది ఒక్క అమెరికా విజయం మాత్రమే కాదని, అఖిలమానవ లోకం యొక్క విజయం అని కూడా అయన విశదం చేశారు. నిజంగా ఇది మానవుని చరిత్రలోనే పర్వదినం. విజ్ఞానం ఏ ఒక్కరి సొమ్ముగాని కాదు. మానవోద్దేశ్యానికి మైన విజ్ఞానం మానవ లోకానికి అంటూ సాధించిన ఆస్తి అయితే జాతీయ భావాలు, రాజకీయాలు విజ్ఞాన రహస్య గోపనం మొదలైన అన్ని విభేదాలకు మూలంగా ఆ విజ్ఞానం ఉందరి సొమ్ము కాకుండా, కొన్ని దేశాల సొమ్ముగా మాత్రమే మిగిలి పోతున్నది. ఇందుకు కూడా కారణం ఉన్నది. విజ్ఞానశాస్త్రం ఉన్నతి స్థాయికి పోతున్నకొద్దీ, మానవుడు తాను సృష్టించుకొనిన ఆ విజ్ఞానంతోపాటు పెరుగుదల పొందలేకపోతున్నాడు. మానవుని దృష్టి దేశము, కాలము అన్ని పదార్థాలతో బంధింపబడి విజ్ఞానాన్ని పాలి చెక్కులు విద్దలేకపోతున్నది. అందువల్ల విజ్ఞానం పారమార్థిక స్థితిలో అఖిల మానవ లోకంయొక్క ఉన్నతియేఅయినా, వ్యవహారికదశలో అట్లా కాలేక పోతున్నది.

రష్యా, అమెరికాలు అంతరిక్ష విజ్ఞానంలో అనేకమైన రహస్యాలు తెలుసుకొని, అందుకు సంబంధించిన అనేక సైనిక సమస్యలను పరిష్కరించ గలిగాయి. కాని మానవలోకం ఎదుర్కొంటున్న సమస్యలయొక్క రహస్యాలు ఎరిగి, వాటిని పరిష్కరించ లేకపోతున్నాయి. ఇందుకు కారణం ఏమిటి? మానవుని పారమార్థిక లక్ష్యాలకు వ్యవహారిక లక్ష్యాలకు లగింపు అందడం లేదు. అంతరిక్షంలో రెండు వ్యోమ రథాలను కలపడం లేదికి అయినట్లు, ఈలక్ష్యాలను కలపడం, సమన్వయ పరచడం సాధ్యం కావటంలేదు. ఇప్పుడు భూమిమీద ఈ సమన్వయము కుదిరినప్పుడే, అక్కడి అంతరిక్షంలో వ్యోమ రథాల మధ్య కుదిర్చిన ఏకస్థితి చరితార్థం అవుతుంది.

ఇప్పుడు ఈ మహా విజయాన్ని సాధించిన శాస్త్రవేత్తలను, జెమినీ నౌకలను పంపిన వ్యోమ గాములు వాల్టర్ షిర్రా, థామస్ స్టాఫర్డ్, ఫ్రాంక్ బోర్మన్, జేమ్స్ లోవల్ లను ప్రపంచమంతా అభినందిస్తున్నది. అదే విధంగా విజ్ఞానం యొక్క పారమార్థిక వ్యావహారిక దశల మధ్య కూడా అద్వయమైన స్థితిని ప్రపంచ నాయకులు సాధించగలిగినాడు లోకం సుఖిస్తుంది.

—:o:—

అమెరికా - బ్రిటన్ రక్షణ విధానాలు

విల్సన్ - జాన్సన్ చర్చలు

లండన్, డిశంబరు 15 :

ప్రపంచ రక్షణ కృషిలో, ముఖ్యంగా, సూయజుకు తూర్పున గల ప్రాంతం రక్షణలో బ్రిటన్ తన పాత్రను ఎంతవరకు నిర్వహించగలదన్న విషయాన్ని గురించి, దానికి అధికమవుతున్న రక్షణ వ్యయాన్ని బ్రిటన్ ఎలా నిరోధించగలదన్న విషయాన్ని గురించి బ్రిటిష్ ప్రధాని విల్సన్ అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌ల మధ్య ప్రధానంగా చర్చలు జరుగగలవని అభిజ్ఞవర్గాల వారు భావిస్తున్నారు.

రక్షణ వ్యయాన్ని సాలుకు 200 కోట్ల స్టెర్లింగులను మించరాదని బ్రిటిష్ లేబర్ ప్రభుత్వం ఇదివరలో నిర్ణయం చేసింది.

రక్షణ వ్యయంలోపాలు పంచుకొనడంపైన, ఐరోపా లో రెండుసార్లు జరగకుండా నివారించడం కోసం తూర్పు రెండు రాజ్యాల మధ్య సైనిక బిస్తరాలను కుదుర్చుకొనడంపైన, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లతో సన్నిహిత సహకారాన్ని సంబంధాలను పెంచుకొనడంపైన అధ్యక్షుడు జాన్సన్ అభిప్రాయాలను శ్రీ విల్సన్ కోరగలరని అధికార వర్గాలవారు తెలియజేశారు.

అమెరికా నాయకుడు యిచ్చే సహకారాలను బట్టి, తన కొత్త రక్షణ విధానాలపై బ్రిటిష్ ప్రభుత్వం తుది నిర్ణయాలను రేపుకో పచ్చును. ఈ నిర్ణయాలను ఫిబ్రవరిలో ప్రకటించడం జరుగుతుంది.

రొడీషియా సంక్షోభాన్ని గురించి కూడా రెండు దేశాల నాయకులు చర్చిస్తారు. శ్రీ ఆయాన్ స్మిత్ తిరుగుబాటు ప్రభుత్వంపై చమురు సరఫరా సంబంధించిన ఆంక్షలను విధించే విషయంలో వారిరువురూ ఒక అవగాహనకు రావడానికి ఉపయోగం జరుగుతోంది.

—:o:—

అలహాబాద్, డిసెంబరు 15—అఖిలభారత వ్యవసాయిక ఆర్థిక శాస్త్ర మహాసభ, రజతోత్సవ సభకు ఈ నెల, 26 వ తేదీన, కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి, శ్రీ సి. సుబ్రహ్మణ్యం, ప్రారంభోత్సవం చేస్తారు.

సాహిత్య శిల్పి సోమర్సెట్ మామ్

విలియం సోమర్సెట్ మామ్ అస్తమించటంతో అంతర్జాతీయ సాహిత్య రంగంలో ఏడు దశాబ్దాలపాటు ప్రస్ఫుటియై, నవల, నాటకం, జీవ అనే సాహితీ రూపాలను ఉత్కృష్టంగా మలచుకొని, మూడు తరాల పాఠకుల ఆదరాభిమానాలను పొందిన సాహిత్యవేత్త నిష్క్రమించడాన్ని వ్యథకలుగుతుంది.

1874 జనవరి 15 తేదీన పారిస్ నగరంలో మామ్ జన్మించారు. క్రిటన్ అకాడమీ, లండన్ విద్యాభ్యాసం సాగించి, వైద్యవిద్యలో పట్టభద్రుడై, వైద్యవృత్తి చేపట్టబూనకి అస్థిత సంపాదించుకొని కూడా అయన సాహితీ రంగంలో ప్రవేశించటం సాహిత్యాభిమానుల అదృష్టమేనని చెప్పాలి.

రచయితలను, ప్రజాధాత్మక రచనా వాదులు, వీరోదాత్తకి సాహిత్యాన్ని సరియైన భావించేవారు అనే రెండు వర్గాలుగా విభజించుచు. మామ్ అందులో రెండవ వర్గానికి చెందినవారు. కొన్ని రాజకీయ, సాంఘిక సిద్ధాంతాలను అంటిపెట్టుకొని సాహిత్యాన్ని ప్రచార సాధనంగా ఉపయోగించుకొనే వర్గానికి చెందిన రచయితల ప్రభావం పరిమితంగానే ఉంటుంది. ఈ పరమసత్యాన్ని మామ్ గ్రహించారు.

తాను కేవలం కథకుడినని మాత్రమే అయన తనను వర్ణించుకొన్నారు. మానవ జీవితాన్ని అందులోని సుఖ దుఃఖాలు, ఉద్వేగాలు, ఆవేశాలు; కపటవర్తన మొదలైన అంతర్వాహినులను కథారూపంగా స్వీకరించి వైవిధ్యతుతంగా చిత్రించడమే సార్వజనీన వైన అదరణ అభిమానులనే మాత్రాన్ని అయన ఆచరణలో పెట్టారు. ప్రపంచంలో అన్ని దేశాలలో మామ్ అభిమానులు ఉండటానికి అదే మూలకారణం.

మామ్ కథా వస్తువు మానవ జీవితం, అందులోని వెలుగు-నీడలు కావటం వల్లనే ఆరు దశాబ్దాల కాలం గడచినా, నాటి నుంచి నేటి వరకూ ఎప్పటికప్పుడు అయన రచనలోని కొత్తదనం చెక్కుచెదరకుండా నిలిచింది. సాంఘిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులలో మార్పులు కలిగినా మానవ ప్రవృత్తిలో మమూలికమైన మార్పులు ఉండవు.

మానవ జీవితాన్ని చిత్రించటంలో అయన మనిషి బలహీనతలను, వ్యంగ్యాన్ని మేళవించి, సాహితీ శిల్పరీతులలో తనకు గల నైపుణ్యాన్ని ఉపయోగించుకొని పాఠకుల అనక్తిని ఆకర్షించ గలిగారు. మామ్‌పై ప్రాంచి వాస్తవికవాద రచయితలు, ప్రత్యేకించి మాపాసా ప్రభావం అత్యధికం. ఫ్రాంచి వాస్తవికవాదులు సాహిత్యాన్ని దర్పణంగా వాడుకొని జీవిత ప్రతిబింబాన్ని సాహిత్యంలో అవిష్కరించారు. మామ్ మానవ వైచిత్రి బయటపడేటట్లు చిత్రించారు. కవి లాగు న్యాయమూర్తుల పాత్ర సహజత్వాన్ని చెప్పుకొనేరు. మామ్ కూడా అదే రీతిలో మానవ జీవితాన్ని చిత్రించారు. సాహిత్యంలో చిత్రణం కావటంలో మానవులలోని ఉద్వేగాలను అదుపుచేసే శూన్యతమే తప్ప విధిగా అయిన భావించారు. మామ్ శైలి అత్యంత సులభగ్రాహ్యమైనది కావటం, తాను మధ్యలోనే ఉండి, ఆ పాత్రల చేతనే పలికించటం అయిన అయన అంతగా అదరణ అభిమానాలకు కారణం. అయన రచనలో అత్యంత క్లిష్టమైన సన్నివేశాలలో సైతం అయన మాట మనకు ఉండి పాత్రల సహజ ప్రవృత్తులను అర్థంచేసుకోగానే కథనాన్ని పరిపాటం అయిన ప్రత్యేకతగా పేర్కొనవలసి వస్తుంది.

మామ్ తన సమకాలికులైన లారెన్స్, వెల్స్ మొ ప్రభృతుల ప్రభావానికి లోనుకాలేదు. మానవ ప్రవృత్తులను దాదాపు ఉన్మత్త స్థాయికి తీసుకుపోయి, ప్రగాఢమైన రాగద్వేషాలు, కాంక్షలను చిత్రించటం, ప్రజక్షత పాత్ర వహించిన ప్రబోధానికి పూనుకోవటం అనే సమకాలికుల పంథాను పూర్తిగా భిన్నమైన మార్గాన్ని మామ్ అనుసరించటం కూడా అయనకు తనకరించింది.

మామ్ మొత్తం మీద 30 నవలలు, 30 నాటకాలు, పెక్కు కథలు, స్వీయ గాథలు రచించారు. అయితే ప్రపంచంలోని పెక్కు దేశాలను పందర్శించడంవలన అయన రచనలలో వేర్వేరు ప్రాంతాలు కథా వస్తువేళ స్థలాలుగా సాక్షాత్కరిస్తాయి.

అయన అంతర్జాతీయ దృక్పథంతో సంకుచిత అదర్శాలను అధిగమించి మానవ జీవితాన్ని చిత్రించారు. తత్ఫలితంగా అన్ని దేశాల వారు అయన రచనలపై అభిమానం చూపారు.

1897లో "రిజా అన్ లాంబెత్"తో అయన రచనా వ్యాసంగం ప్రారంభమైనది. "అన్ హ్యూమన్‌బాండేజ్" అయన రచనలలో అత్యుత్తమైనదని పలువురి అభిప్రాయం. అందులో అయన స్వానుభవాలను చిత్రించారు.

"ది రెజర్స్ ఎడ్జ్"లో మత విశ్వాసాలు, ఆధ్యాత్మిక సూక్ష్మాంశాల ప్రస్థావన ఉండటంతో మన దేశంలో అమితంగా అదరణ పొందింది.

"కేక్ అండ్ ఏలీ" థామస్ హార్డ్‌ని "మూన్ అండ్ సిక్స్ పెన్స్"లో చిత్రకారు "పాల్‌గాగిన్"ను దృష్టిలో ఉంచుకొని పాత్ర చిత్రణచేశారని అభిప్రాయాలకు ఆస్కారం కలగటంతో అన్నర భిన్నాలు చెలరేగాయి. "పెయింటెడ్ వెయిల్"లో చైనా చరిత్ర పరిస్థితులను అభివర్ణించారు.

"ది సమ్మింగ్ అప్" లనే రచనలో అయన తన జీవితాన్ని తన సాహిత్యాన్ని గురించి తన అభిప్రాయాలను వివరించారు. అందులో అయన నిగర్వి, వినయశీలిగా సాక్షాత్కరిస్తారు.

"కైట్స్ నెస్ట్‌బుక్" రచయితలందరికి కూడా దుకరించ గలదని విస్మయకరంగా చెప్పవచ్చు.

అయన నాటకాలలో "లేడీ ఫ్రెడరిక్", "లాస్ట్ లెటర్స్", "ది బ్రిడ్ విన్నర్", "ది సైరెన్ స్కైస్", "ది బర్గిలర్", "ది కాన్ స్టాంట్ వైఫ్" ప్రత్యేకించి పేర్కొనదగినవి. "స్ట్రీట్ సెన్సేషన్" అనేది అయన స్వీయగాథ.

అయన కథలు పెక్కు పంక్తులలాగా వెలువడినవి. ఈ కథలతో ప్రత్యేక దీపుల పరకు కల విషిధ ప్రాంతాలు సజీవంగా సాక్షాత్కరిస్తాయి. అయన కథలలో "రెయిన్" ప్రపంచ ఖ్యాతి పొందింది.

సమకాలిక రచయితలందరికంటే అయన వ్యాసంగాన్ని జీవనోపాధిగా చేపట్టి అంతటి విజయం సాధించిన వారు బహు అరుదు. అయితే అయన పరిష్కృత సాహితీ శిల్పానికి చాలావరకు పరిమితమని చెప్పకతప్పదు. మామ్ తాను ఎంచుకొన్న పరిధిలో కృతకృత్యులైనారు. 91 సంవత్సరాలు జీవించటం అరుదు కాదు, కాని మామ్ ఎంతో కాలం పాటు సాహిత్య విద్యుమ్మండలంలో వెలుగులు వెదజల్లుతూనే ఉంటారు.

—ఆర్. వి. బి.

భారత్-రష్యాల మైత్రికి అమెరికా హర్షం

పాటిల్ వెల్లడి: తాష్కెంట్ సమావేశంపట్ల అమెరికా ధోరణిపై వివరణ

న్యూఢిల్లీ, డిశంబరు 15 :

భారత్ అనురిస్తున్న విబంధ విధానాన్ని, భారత్-రష్యాల మధ్యగల సన్నిహిత మైత్రి, అవగాహనలను అమెరికా ప్రశంసించిందని వైద్యశాఖ మంత్రి శ్రీ ఎస్. కె పాటిల్ నిన్న పేర్కొన్నారు.

భారత్—రష్యాల మధ్యగల ఇట్టువంటి సన్నిహిత మైత్రి, ప్రపంచ ప్రాముఖ్యంగల సమస్యలపై పరిష్కారానికి వాటిగా ఫలితాలనిస్తుందని అమెరికన్లు విశ్వసిస్తున్నారని శ్రీ పాటిల్ చెప్పారు.

ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ప్రత్యేక దూతగా ఇటీవల అమెరికా, బ్రిటన్‌లో పర్యటించివచ్చిన శ్రీ పాటిల్ నిన్న ఢిల్లీ విలేకరులతో సమావేశంలో ప్రసంగిస్తూ భారత్—పాక్ పోరాటంపై ప్రపంచ దేశాల అభిప్రాయాన్ని వివరించారు.

చైనా, పాకిస్తాన్‌లపట్ల భారత్ అనుసరిస్తున్న బుజ్జగింపు వైఖరిని అర్థంచేసుకోవడానికి అమెరికా భావిస్తున్నదని శ్రీ పాటిల్ అన్నారు.

త్వరలో తాష్కెంట్‌లో ప్రధాని శ్రీ శాస్త్రి పాక్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్‌ల మధ్య జరగనున్న చర్చలపై అమెరికా వైఖరి గురించి శ్రీ పాటిల్ ప్రస్తావించి భారత్—పాకిస్తాన్ పోరాటానికి పరిష్కారం కనుగొనే మార్గానికి అడ్డు నిలవాలని అమెరికా కోరుకుంటోందని చెప్పారు.

అయితే తాష్కెంట్ సమావేశం పట్ల కలిగే ఫలితాలను గురించి శ్రీ పాటిల్ వ్యక్తిగత సందేహాన్ని వ్యక్తపరిచారు. ఆ సమావేశంలో పాకిస్తాన్ కశ్మీర్ సమస్యను లేవనెత్తినట్లయితే, ఆ సమావేశం నిరర్థకంగా వాయిదా పడగలదని శ్రీ పాటిల్ అన్నారు.

ప్రధాని శ్రీ శాస్త్రి పుష్టం చేసినట్లు తాష్కెంట్ చర్చలకు భారత్-పాక్ సంబంధాలు చర్చనీయాంశం కావాలని శ్రీ పాటిల్ వివరించారు. శ్రీ పాటిల్ ఇలా అన్నారు. "భారత్‌పట్ల అమెరికాలో పక్షపాతం వున్నదని ప్రధాని శ్రీ శాస్త్రి అమెరికా పర్యటనలో తెలుసుకొని రాగలరని విశ్వసిస్తున్నాను. ఇరు దేశాల మధ్య అపోహలులేవని శ్రీ శాస్త్రి పర్యటన బుజువు పరచగలదు.

"ప్రపంచంలోపెద్ద ప్రజాస్వామ్య దేశాలైన భారత్ అమెరికాలు సన్నిహితం కావంతకాలం ప్రపంచాన్ని ప్రమాదం అవరించుకొనే వుంటుంది.

"పాకిస్తాన్ ఆయుధాలను దుర్వినియోగం చేసిన దృష్ట్యా అమెరికా పాకిస్తాన్‌కు ఇంకే మాత్రం ఆయుధాలను అప్పజెప్పే గట్టి భావంతో నేను తిరిగి వచ్చాను. పాకిస్తాన్ కోరినట్లయితే వాణిజ్య రీత్యా మాత్రమే అమెరికా మంచి ఆయుధాలు కొనుగోలు చేసుకోవలసివుంటుంది.

లండన్‌లో తాను జరిపిన చర్చలు గురించి శ్రీ పాటిల్ ప్రస్తావించి ఇలా అన్నారు. భారత్ పాకిస్తాన్‌లలో ఏ దేశం పట్ల ఆయినా సమాన భావం చూపవలసివస్తే భారత్‌పట్లే చూపించగలమని బ్రిటిష్ నాయకులు నాకు హామీ ఇచ్చారు. పాకిస్తాన్‌పై భారత్ దాడిచేసిందని విమర్శిస్తూ శ్రీ విల్సన్ చేసిన ప్రకటన ఉపసంహరించుకోవట్లయితే ఇరుదేశాల మధ్య సత్రమైన అవగాహన వుండదని నేను బ్రిటిష్ నాయకులకు చెప్పాను.

పాకిస్తాన్‌కు అమెరికా సరఫరా చేసిన ఆయుధాలను పాకిస్తాన్ దుర్వినియోగం చేసిందనే విషయం పందర్భంలో అమెరికాకు వైతిక బాధ్యత వుందని శ్రీ పాటిల్ వివరించారు. అమెరికాలో కన్‌లు విశ్వసిస్తున్నారని శ్రీ పాటిల్ చెప్పారు. పత్రికల వాళ్లు భారత్‌కు అనుకూలంగా వున్నారని ఆయన చెప్పారు.

బర్మాలో ప్రధాని కార్యక్రమం

విదేశాంగ కార్యదర్శితో బర్మా రాయబారి చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబరు 15 : భారతదేశంలోని బర్మా రాయబారి మేజర్ టి. కిహ్‌పూర్ మంగళవారం విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ వి. కె. కృష్ణమేనన్‌తో ప్రధాని శ్రీ శాస్త్రి పర్యటన విషయం చర్చించారు. శ్రీ శాస్త్రి పర్యటన 20 వ తేదీనుండి ప్రారంభమవుతుంది.

ప్రస్తుతం నిర్వహించబడుతున్న ప్రధాన శ్రీ శాస్త్రి పర్యటన రంగూన్‌కే పరిమితం అయివుండగలదని విదేశాంగ కార్యాలయ ప్రతినిధి తెలియజేశారు.

ప్రధానితో విదేశాంగమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ బర్మాపెదరాలో లేదో యింకా తెలియలేదు. అయితే విదేశాంగ కార్యదర్శి శ్రీ కృష్ణమేనన్, ప్రధాని కార్యదర్శి శ్రీ ఝా శ్రీ శాస్త్రితో బర్మా వెడుతున్నారు.

బర్మా అధ్యక్షుడు నెవిన్‌తో శ్రీ శాస్త్రి జరిపే చర్చలో భారత—చైనా పరిస్థితి సమస్యలుగూడ పుండగలవని పరిశీలకులు భావిస్తున్నారు.

ఇటీవల పాకిస్తాన్ జరిపిన దురాక్రమణ గురించి బర్మానాయకులకు శ్రీ శాస్త్రి వివరంగా తెలియజేయగలరు. పాక్ దురాక్రమణ వలన ఉత్పన్నమైన సంక్షోభ గురించిగూడ శ్రీ శాస్త్రి ఆ దేశపు నాయకులకు వివరించగలరట. బర్మా నాయకులతో జరిపేచర్చలలో ముఖ్యంగా భారత్—బర్మా సంబంధాలు, ముఖ్యంగా ఆర్థిక సంబంధాల విషయం ప్రస్తావనకు రాగలదు.

చైనా ప్రేరణచర్యలుకొనసాగితే దౌత్య సంబంధాలు రద్దు

పెకింగ్ ప్రభుత్వానికి ట్యునీసియా హెచ్చరిక

ట్యూనస్, డిసెంబరు 16 :

తమను రెచ్చగొట్టే ధోరణిని అనుసరిస్తూ, తమ రాజ్యాధిపతిపై దుష్ప్రచారాన్ని చైనా కొనసాగించే పక్షంలో పెకింగ్ ప్రభుత్వంతో సంబంధాలు తెగ తెంపులు చేసికోవలసి వస్తుందని ట్యునీసియా విదేశాంగ మంత్రి హబీబ్ బోర్గిబా (జూనియర్) హెచ్చరికి చేశారు.

అధికారపక్షమైన సోషలిస్టు పార్టీకి చెందిన విద్యార్థుల సభలో విదేశాంగ విధానంపై ప్రసంగిస్తూ అయన పై విధంగా అన్నారు.

పెకింగ్ ప్రభుత్వాన్ని ట్యునీసియా గురిస్తున్నప్పటికీ సమీప నుంచి చైనా (మేనేజిస్టు చైనా)ను బహిష్కరించాలనే వారాన్ని వ్యతిరేకిస్తున్నదని అయన వివరించారు.

"చైనా ప్రభుత్వానికి సామ్రాజ్య విస్తరణ కాంక్ష ఉన్నదని ఒప్పుకోక తప్పదు. చైనీస్ సామ్రాజ్యతత్వం ఇప్పటికే ఆగ్నేయ ఆసియాలోని వివిధ దేశాలకు వ్యాపించింది.'

ట్యునీసియా అధ్యక్షుడు బోర్గిబా ప్రకటనపట్ల విరసన తెలుపుతూ చైనా ఇటీవల పంపిన పత్రాలు, అపమర్యాదకర రీతిలో వున్నందున తాము పరిశీలించినట్లు అయన పేర్కొన్నారు.

—:o:—

పాక్ - చైనా సంబంధాలు

జాన్సన్‌కు అయూబ్ వివరణ

వాషింగ్టన్, డిసెంబరు 15: భారత్—పాకిస్తాన్ మధ్యశాంతిసాధన కృషిలో తాష్కెంట్ చర్చలు, భారత ప్రధాని శాస్త్రి అమెరికా పర్యటనతో పాటుగా ప్రస్తుతం అయూబ్‌తో కొనసాగిస్తున్న చర్చలు అందుకు సంబంధించిన అంతర్భాగంగా తాము పరిగణిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్సన్ పాక్ అధ్యక్షునికి స్పష్టం చేశారని తెలుస్తున్నది.

గతంలో జరిగిన తప్పిదాలను గురించి సింహావలోకనం కాని, అభిశంసనలుగాని వారి చర్చలలో లేకపోవటమనేది పాకిస్తాన్‌కు అనుకూలించింది. అమెరికా మంచి పొందిన అపార సైనిక సహాయాన్ని పాకిస్తాన్ భారత్‌కు వ్యతిరేకంగా ఉపయోగించుటకు పాక్ ప్రభుత్వాన్ని అమెరికా మందలించాలని కోరుతూ వచ్చిన భారత్‌కు ఒక విధంగా ఇది నిరుత్సాహకరమని భావించవలసి వస్తుంది.

దేశాల మధ్య విభేదాలు కాలక్రమేణా మాత్రమే పరిష్కారం కాగలవని అంగీకరించటం మినహా వారికి ఏ భావం పుదిగిన మూడ పలేమీ లేదు.

కొన్ని షరతులతో "నిర్యుద్ధ" సంధి ప్రతిపాదనను తిరిగి అయూబ్ వివరించినట్లు తెలుస్తున్నది. అమెరికా పౌరుడ తీసుకోవటంవల్లనే తాను తాష్కెంట్ సమావేశానికి అంగీకరించక తప్పలేదని, నాలుగు అగ్రరాజ్యాల సమిష్టి యత్నం మరింత హర్షదాయకమై ఉండేదని అయూబ్ పేర్కొన్నారు. భారత్‌తో చర్చలలో తమకు అమెరికా మద్దతు నివ్వాలని జాన్సన్‌ను అయూబ్ కోరినట్లు తెలుస్తున్నది.

భద్రతామండలి సెప్టెంబర్ 20న అమోదించిన తీర్మానంకన్నా మించి అమెరికా మద్దతుకు జాన్సన్ మించి అయూబ్ కొత్త హామీ పొందలేక పోయారని పుష్టి పడుతున్నది.

చైనాతో పాకిస్తాన్ సంబంధాలను గూర్చి సుదీర్ఘంగా చర్చించారని, తమ సైకలిని మమర్థించుకోవటానికి అయూబ్ యత్నించారని, తెలుస్తున్నది.

భారత్, చైనా, రష్యా అనే మూడు పెద్ద దేశాల నడుమ ఉన్నందున పాకిస్తాన్ తన మనుగడకై అనుసరించిన విధానాన్ని మిత్ర దేశాలు అవగాహన చేసుకొంటే దురభిప్రాయాలు తొలగి పోగలవని అయూబ్ విన్న ఒక ప్రపంగంలో అన్నారు.

అమెరికా మద్దతుతో పెకింగ్, హనాస్కో, న్యూఢిల్లీ, ప్రభుత్వాలను పరస్పర పురికొల్పే విధానాన్ని పాకిస్తాన్ కొనసాగించనీయాలని అయూబ్ కోరుతున్నట్లు ధ్వనించినదని ఆ ప్రపంగాన్ని విన్నవారొకరు పేర్కొన్నారు.

టూరిస్ట్ హోటల్

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 16— కాచిగూడా రైలు స్టేషన్ దరిని నేటి ఉదయం ఒక పెద్ద టూరిస్టు హోటలుకు శ్రీ బ్రహ్మానంద రెడ్డి శంకుస్థాపనం చేశారు. అన్ని అధునిక సౌకర్యాలుగల ఈ హోటలులో వంద గదులు వున్నాయి. ఇందులో సభలు,సమావేశాలు జరిగే హాల్సు కూడా వున్నాయి.

ఈ ప్రారంభోత్సవానికి క్రియుతులు గొట్టిపాటి బ్రహ్మయ్య,డాక్టర్ ఎం.చెన్నారెడ్డి బి. వి. నరసింగరావు సుస్వగతారు తదితరు పురప్రముఖులు పాల్గొనారు.

కృపానిధి సతీమణి మృతి

బెంగుళూరు, డిసెంబరు 14 : బెంగుళూరునుంచి వెలువడే ఆంగ్ల దినపత్రిక "డెక్కన్ హెరాల్డ్" సంపాదకులు శ్రీ జి. వి. కృపానిధి సతీమణి శ్రీమతి సుశీలమ్మ కృపానిధి నేటి సుభ్యాహ్నం గుండెజబ్బువల్ల కాలధర్మంచెందారు. వీరివయస్సు 64.

✻✻ దినఫలం ✻✻

రాశి ఫలితాలు : డిసెంబరు 17 శుక్రవారం నుండి 18 శనివారం వరకు.

ప్రయాణాలు : డిసెంబరు 17 శుక్రవారం ఉదయం 8—22 వరకు పశ్చిమం వైపు. (పశ్చిమ యోగం మంచిది.) తిరుగు ప్రయాణం నిరోధించాలి. (ముఖ్య యోగం మంచిదికాదు.) 18 శనివారం తిథి మంచిది. ఉదయం 8—15 వరకు పశ్చిమం మంచిదికాదు. (కాలయోగం మంచిదికాదు) తరువాత సమీప్యం (పశ్చిమ యోగం మంచిది.)

(పశ్చిమము, దుర్ముహూర్తములను గమనించవలెను.)

ఆదాయవ్యయాలు : డిసెంబరు 17 శుక్రవారం ఆదాయం 15 వ్యయం 15 సమానం.

ప్రయాణాలు : డిసెంబరు 17 శుక్రవారం ఉదయం 8—22 వరకు పశ్చిమం మంచిది. (పశ్చిమ యోగం మంచిది.) తిరుగు ప్రయాణం నిరోధించాలి. (ముఖ్య యోగం మంచిదికాదు.) 18 శనివారం తిథి మంచిది. ఉదయం 8—15 వరకు పశ్చిమం మంచిదికాదు. (కాలయోగం మంచిదికాదు) తరువాత సమీప్యం (పశ్చిమ యోగం మంచిది.)

(పశ్చిమము, దుర్ముహూర్తములను గమనించవలెను.)

ఆదాయవ్యయాలు : డిసెంబరు 17 శుక్రవారం ఆదాయం 15 వ్యయం 15 సమానం.

కన్య

ఆదాయవ్యయాలు విలాసవన్నా, అప్పు పుడుతూంటాయి. కొంత ప్రయోజనకరంగా ఉంటాయి. వ్యాపారస్థులకు ప్రయాణాలు అధికమవుతాయి. పుణ్యకార్యాలు చేస్తారు. పుణ్యక్షేత్రాలు దర్శించుట మనశ్శాంతి కలిగించేటట్లు ఉంటుంది. ఇష్టమైన పుణ్యక్షేత్రాలు దర్శించుట మనశ్శాంతి కలిగించేటట్లు ఉంటుంది.

తుల

ఈ దినంకూడా అనుకూలంగా ఉండదు. ఉద్యోగంలో మీకు చేయవలసిన ముఖ్యమైన నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. అధిక వ్యయం జరుగుతుంది. విశేష పక్షత్రయ జాతకులు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

వృశ్చికం

వృత్తి వ్యాపారాల్లో ముఖ్యమైన వ్యవహారాలు శీఘ్రదినం పూర్తిచేయడం మంచిది. సాంఘిక కార్యక్రమాల్లో మెప్పుపొందని భారాన్ని వహిస్తారు. బంధుప్రముఖులను కలుసుకుంటారు. అపరాధ నక్షత్ర పక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరము.

ధనుస్సు

ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలకు లొంగిపోవడం తగదు. అధికారులవలన జరుగవలసిన వ్యవహారాల్లో అనుకూలత అభిస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. మూల నక్షత్ర జాతకులకు మాత్రం అనుకూలంగా ఉండదు.

మకరం

వ్యాపారంలో మీ ఆలోచనకు తగిన అవకాశాలు లభిస్తాయి. సహకారముతో కూడిన వ్యవహారాలుకూడా కొంతవరకు లాభిస్తాయి. సజ్జన సాంగత్యము అభిస్తుంది. ధనిష్ఠా నక్షత్ర జాతకులుకుమాత్రం బాగా ఉండదు.

కుంభం

వ్యాపారంలో మీ మంచితనాన్ని అవకాశవాదానికి వాడుకునే వ్యక్తులతో వ్యవహరించవలసి వస్తుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. అందోళన కలుగుతుంది. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగా ఉంటుంది.

మీనం

ప్రయత్నించిన ప్రతి పనీ మలువుగానే నెరవేరుతుంది. గాని ఫలితం మాత్రం సంతృప్తికరంగా ఉండదు. ప్రయాణాలు ఫలిస్తా



ప్రధానమంత్రికి తిరుపతి దేవస్థానం ధర్మకర్తల సంఘం అధ్యక్షులు శ్రీ గాదిరాజు జగ్గన్నరాజు బంగారం బాండ్లలో పదుపుపెట్టటానికి 1,25,000 గ్రాముల సువర్ణాన్ని సమర్పిస్తున్న దృశ్యం.

అయూబ్ అమెరికా యాత్ర ఫలితం శూన్యం

కాశ్మీర్, ఆర్థిక సహాయం వగైరా సమస్యలపై జాన్సన్ హామీ ఇవ్వని సితి

వాషింగ్టన్, డిసెంబరు 16

కాశ్మీర్‌పైకాని, లేక అతిశీఘ్రకాలంలో ఆర్థిక, సైనిక సహాయం పునరుద్ధరణ విషయమైకాని అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌నుంచి ఎట్టి వాగ్దానం పొందకుండా పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ గురువారంనాడు వాషింగ్టన్‌నుంచి తిరుగుముఖం పట్టారని పి. టి. ఐ. విలేఖరి వ్రాస్తున్నారు

ఉభయ దేశాల అధినేతలు రెండురోజుల పాటు "అరమరికలులేకుండా, విస్తృతంగా" జరిపిన చర్చలలో తమసమస్యల ముఖ్యమైన విభేదాలను పరిష్కరించుకోవడంలో విఫలులైనారని, నియత్రాంపైకాని లేక కాశ్మీరుపైనైనాతో పాకిస్తాన్ సంబంధాల విషయంపైకాని వారు ఎట్టి అవ్యక్తాదికి రాలేకపోయారని నిన్న సాయంకాలం విడుదలైన సంయుక్త ప్రకటన తెలిపింది.

అయితే పెకింగ్‌తో "సహకార" సంబంధాలుకాక "మామూలు" సంబంధాలుమాత్రమే పాకిస్తాన్ కలిగివున్నట్టు మామగా పాకిస్తాన్ పత్రికలలో వియత్నాంపై అమెరికాదాడి సంపై దాడులు ఉధృతం తగ్గించేందుకు పాకిస్తాన్ వాగ్దానం చేసిందని అమెరికన్ పత్రికలు పేర్కొన్నవి.

ఈ చర్చలవల్ల సాధించినది రావల్పిండి—వాషింగ్టన్‌ల మధ్య సత్సంబంధాల పునః ప్రతిష్ఠ, వివిధ సమస్యలపై రెండు దేశాల వైఖరి అవగాహన చేసుకోగలమని ఈ సంయుక్త ప్రకటన వివరం చేసింది.

అయూబ్ అమెరికా పర్యటన లక్ష్యం ఇదే పని పాకిస్తాన్ ప్రతినిధి పేర్కొన్నదే వాస్తవమైతే, దీనిని స్వల్పనిజయంగా పేర్కొన వచ్చు. ఇది కొనసాగడం మాదా అయూబ్‌ఖాన్ పాకిస్తాన్ తిరిగివస్తువత్వాత తమకూడ చర్యపై ఆధారపడి వుంటుంది.

పబ్లిక్ అడ్రస్సులపైన ప్రధానాంశాలలో ఉభయపక్షాలపైకి ఎంతమాత్రం మార్పు లేదని ఈ సంయుక్త ప్రకటన మాదిరిగున్నది. కాశ్మీర్‌పై అమెరికా మధ్యస్థ చూడగోరడంలో అయూబ్‌ఖాన్ విఫలులైతే, వియత్నాంపై అయూబ్‌ఖాన్ సమర్థనను జాన్సన్ మారగొనలేకపోయారు. అయితే అమెరికాతో వస్తువిత సహకార సంబంధాలకు పాకిస్తాన్ ఇస్తున్న ప్రాధాన్యాన్ని గురించి అయూబ్‌ఖాన్ సంయుక్త ప్రకటనలోనూ, ఇంటర్వ్యూ చేసిన సమయంలో కూడా పేర్కొంటూ, ఈ లక్ష్యానికి పాకిస్తాన్ ప్రభుత్వం దోహదం చేయగలదని వాగ్దానం చేశారు.

అయూబ్ జాన్సన్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

శ్రీ జాన్సన్ చెప్పినట్లు పాకిస్తాన్ అధ్యక్షుని ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు.

ఆ సమావేశం జయప్రదం కావడానికి తాను సకల విధాలా తోడ్పడగలనని శ్రీ జాన్సన్ చెప్పినట్లు పాకిస్తాన్ అధ్యక్షుని ప్రతినిధి తెలియజేశారు.

వియత్నాంలో శాంతి స్థాపనకు పాకిస్తాన్ తన పలుకుబడి విని యోగించుటలదని శ్రీ అయూబ్ శ్రీ జాన్సన్‌కు చెప్పినట్లు ఆ ప్రతినిధి వివరించారు. అయితే ఆ విషయంలో మధ్యవర్తిత్వానికి పాకిస్తాన్ యత్నించగలదని, శ్రీ అయూబ్ సూచించలేదని ఆ ప్రతినిధి స్పష్టం చేశారు. శాంతియుత పరిష్కారానికి పాకిస్తాన్ ఖచ్చితంగా ఏమి చేయగలిగింది చెప్పడానికి ఆయన నిరాకరించారు.

అమెరికా, పాకిస్తాన్‌ల అధ్యక్షులు మొన్న రాత్రి ముఖ్యంగా ఆహారం, విద్యాసహాయం గురించి సంభాషించినట్లు వైట్ హౌస్ నిన్న ప్రకటించింది. కొంతమంది ముఖ్య సభాదారుల సమక్షంలో, నాయకులు ఇరువురూ భారత ఉపఖండంలో ఆర్థిక సమస్యలను గురించి చర్చించారు.

సమితిలో అమెరికా రాయబారి శ్రీ ఆర్థర్ గోల్డ్‌బర్గ్ కూడా ఈ సమావేశానికి హాజరై ఆసియాలో శాంతినెలకొనడానికి సమితిలో తాను సమర్థంగా జరిపిన చర్చలను సమీక్షించారు.

శ్రీ గోల్డ్‌బర్గ్ సమీక్షలో కొంత భాగాన్ని పాకిస్తాన్ రాయబారి వ్యాఖ్యానించారు. అయితే ఈ విషయంలో వైట్‌హౌస్‌వారు వివరాలేవీ పొరేరు.

శ్రీ గోల్డ్‌బర్గ్ చేసిన సమీక్షలో వియత్నాం శాంతి యత్నాలే గాక, కాశ్మీర్‌పై భారత్—పాకిస్తాన్‌ల మధ్య పోరాటం నిలుపుదలకు అమెరికా చేసిన కృషి కూడా ఉదహరించినట్లు విశ్వసించబడుతున్నది.

భారత్‌కు ఆహార ధాన్యాలు పంపేటప్పుడు పాకిస్తాన్ లేదు సౌకర్యాలను ఉపయోగించుకోవచ్చని చర్చించినట్లుగాని, సూచన చేసినట్లుగాని తాను విలేకరి వైట్‌హౌస్ ప్రతినిధి శ్రీ పోయర్స్ విలేకరులు ప్రశ్నలకు సమాధానమిస్తూ తెలియజేశారు.

ఇదా జరగడంవల్ల పొరుగు ద్వారా సత్వరమే రవాణా చేయవచ్చునని, భారత్—పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్తత తగ్గగలదని అమెరికా అధికారులు భావించారు.

నీటి పారుదల పథకం పరిశీలన

ఢిల్లీలో అంతర్జాతీయ నిపుణుల సమావేశం

హైదరాబాద్, డిసెంబరు 15—నీటి పారుదల, మురుగు పారుదల పథకాల అంతర్జాతీయ సహకార సమావేశ మొదటి బృందం 4వ తేదీ 16 దాకా న్యూఢిల్లీలో జరుగనుంది. ఈ బృందానికి ప్రణాళిక మొత్తం రాష్ట్రాల నీటి సమస్యలను పట్టి పోల్చుతారు.

ఆంధ్ర ప్రదేశ్ లో 19 న ప్రధాని రాక

జంషెడ్‌పూర్, డిసెంబరు 14: ప్రధాని శ్రీ శాస్త్రి 19 వ తేదీ తిరుగుప్రయాణంలో విశాఖపట్నం వచ్చి, అచ్చట ఆగి, ఆ రోజు రాత్రి 8 గంటలకు న్యూఢిల్లీకి తిరిగివెళ్తారు. తరువాత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రపతి పాలనలోనికి వస్తుంది. ఈ బృందానికి ప్రణాళిక మొత్తం రాష్ట్రాల నీటి సమస్యలను పట్టి పోల్చుతారు.

హిందుస్థాన్ యంత్ర పరికరాల కర్మాగారం

(అనంతరం ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 16—హిందుస్థాన్ యంత్ర పరికరాల తయారీ కర్మాగారం శుక్రవారం యిక్కడ యూనిట్‌కు ఆంధ్ర పరిశ్రమల మంత్రి కె. విజయ 27 వ తేదీన, హైదరాబాద్ శివార్లలోని కుషాయిగూడలో ప్రారంభోత్సవం చేస్తారు.

రోదసిలో జెమినీ 6-7 నౌకల సమాగమం

అమెరికా ప్రయోగం సఫలం: రెండు నౌకలు 6 అడుగుల దూరంలోకి వచ్చినట్లు ప్రకటన

హూస్టన్, డిసెంబరు 16:

వాల్టర్ ష్కిర్రా, థామస్ స్టాఫర్డ్‌లతో అమెరికా కాలిన్న ప్రయోగించిన జెమినీ-6 రోదసీనౌక గత రాత్రి అంతరిక్షంలో జెమినీ-7 రోదసీ నౌకకు ఆరు అడుగుల దూరంలోకి చేరుకొన్నది

జెమినీ—6 నౌక మొదటగా రోదసిలో 103000 మైళ్ల ప్రయాణంచేసిన తర్వాత జెమినీ—7 ప్రయాణం చేస్తున్న కక్ష్యలో ప్రవేశించి ఆ నౌకకు 120 అడుగుల దూరంలోకి వచ్చింది

జెమినీ—6 గంటకు 17500 మైళ్ల వేగంతో ప్రయాణం చేస్తూ పోరియానా ప్రాంతానికి 185 మైళ్లు ఎత్తున జెమినీ—7 దరిదాపులకు వచ్చింది.

జెమినీ—6 లోని రోదసీ యాత్రికులు వాల్టర్ ష్కిర్రా థామస్ స్టాఫర్డ్‌లు, టెస్ట్ పైలట్లువలె వ్యవహరిస్తూ, ఏడుటన్నుల బరువుగల తమ నౌకను జెమినీ—7 నౌక భాగానికి కొనిరాగలిగారు.

అమెరికా ఇదివరకోనే ప్రయోగించిన జెమినీ—7తో ఫ్రాంక్‌బోర్మన్, జేమ్స్‌లోవ్‌ల విషయం పాటుకు, రెండు నౌకల ప్రయాణ వేగంలో రెండు మైళ్లు మాత్రమే వ్యత్యాసం వుంది.

వాల్టర్ ష్కిర్రా సుమారు కొన్ని నిముషాలకు తమ నౌకను జెమినీ—7 నౌకకు 20 అడుగుల దూరంలోనికి తీసుకువచ్చాడు. దానితో రెండు రోదసీ నౌకల యాత్రతో అమెరికా మరొక అడుగు ముందుకు వేసింది. చారిత్రకంగా అత్యంత ప్రాధాన్యంగల ఈ సంఘటన రోదసీ యాత్రికులకు ఎలాంటి భీతిని కలిగించలేదు.

రెండు రోదసీ నౌకలు విడిపోయే ముందుగా ఆరు గంటలపాటు అతి సన్నిహితంగా కలసి రోదసిలో విన్యాసాలు జరుపుతాయి మరి కొంతసేపు గడిచేసరికి రెండు రోదసీ నౌకలు ఆరుసంచి పది అడుగుల దూరంలో వున్నట్లు హార్టలు అందాయి.

ఈ విషయాన్ని తెలియజేస్తూ స్టాఫర్డ్ గ్రంద వారితో సంభాషించినప్పుడు, అతడి గొంతుధ్వనిచాలా ప్రశాంతంగా స్పష్టంగా వుందని కంట్రోల్ కేంద్రం అధికారులు చెప్పారు. ఇంత ప్రశాంతంగా తామెన్నడూ వినలేదని వారు పేర్కొన్నారు.

వెంటనే నిర్ణయించుకొన్న సాంకేతిక స్థలంలో రెండు నౌకలు కలుసుకొన్న విషయాన్ని ప్రకటించినప్పుడు రోదసీ కేంద్రంలోని ప్రతి వ్యక్తి అమెరికా జాలియాంతకాన్ని తమ బల్లలపై గుర్తుపడానికి లేచి నిలబడ్డారు.

సాంకేతిక స్థలంలో కలుసుకోనేటట్లు చేయటంవల్ల ఒక ఉపయోగం వుంది. చంద్రమండల యాత్రకు వెళ్లే రోదసీ యాత్రికుడు తనకు తానుగా రోదసీలో నిర్మించే బదులు అంతరిక్ష నౌకను చేరడానికి దీనివల్ల వీలవుతుంది.

నౌకలు ఒకదానితో నౌకటి జతపరచవచ్చునుగాని, ప్రస్తుత ప్రయోగంలో ఈ ప్రయత్నాన్ని చేయడంలేదు.

వాస్తవ 'సమాగమం' అనగా క్షిప్తమైన నిష్క్రియాత్మకమని, జటిలమైనదని అనేక అంశాలు ఉన్నాయని అమెరికన్ అధికారులు పేర్కొంటున్నారు.

రెండు నౌకలు ఏవి అడుగులోపు దూరంలోనికి వచ్చినట్లు అని హామీయైనగా 300 కిలోమీటర్ల ఎత్తున వున్నాయి. ఆ సమయంలో అధిగమించు 28,000 కిలోమీటర్ల వేగంతో ప్రయాణం చేస్తున్నాయి.

ఏవి అడుగుల దూరంలోకి రావడంవల్ల రెండు నౌకలలోని రోదసీ యాత్రికులు కిటికీలగుండా ఒకరినొకరిని చూసుకొనడానికి, కెమెరాలతో ఫొటోలు తీసుకొనడానికి వీలుకలుగుతుంది.

అదనంగా రెండుసార్లు కక్ష మరణం

ఇదివరకు రెండు నౌకలు రెండు లేదా మూడు సార్లు సమాగమం అవడానికి సంబంధించి తేదీలను ప్రకటించారు. అయితే కేంద్రం అధికారులు ఇక్కడ ప్రకటించారు.

జాన్సన్ సందేశం

జెమినీ రోదసీ నౌకలు రెండూ అంతరిక్షంలో సంకేత స్థలంలో కలసుకొనడంతో మానవుడు తన చంద్రమండల యాత్రలో మరొక మెట్టు అధిగమించాడని అధ్యక్షుడు జాన్సన్ పేర్కొన్నారు.

అమెరికా జాతీయ రోదసీ పరిశోధనా సంస్థ అధినేత శ్రీ జేమ్స్‌వెబ్‌కు అధ్యక్షుడు ఒక సందేశాన్ని పంపుతూ యీ "రోదసీ విజయం" ఘనత ఒక అమెరికాదే గాక మానవాళి కంతటికి చెందినదని పేర్కొన్నారు.

ఒరిస్సా పశ్చిమ బెంగాల్‌ల్లో ధాన్యం సేకరణ ధర పెంపు:

సుబ్రహ్మణ్యం వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 16 : ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో ధాన్య సేకరణ ధరను క్వింటాలుకు రూ 1—50 పై. దాకా, పెంచడానికి అనుమతించినట్లు కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

కొత్త ధాన్య సేకరణ ధరలు ఈ రాష్ట్రాలలో యిలా ఉంటాయి. క్వింటాలుకు 36—50 పై. ఒరిస్సాలో, క్వింటాలుకు 40—18 పై. బెంగాల్ తూర్పు ప్రాంత ముఖ్యమంత్రులుగా, ఒరిస్సా. బెంగాల్‌ల ముఖ్యమంత్రులు మాత్రమే నేడు ప్రధాన మంత్రితో సమావేశ మయినారు. ఎందుకంటే బీహార్‌ను ఉత్తర ప్రాంతంతో కలిపారు. పోతే అస్సాం స్వయం సమృద్ధి వంతంగా ఉంది.

వృత్తి విద్యలో తప్పనిసరిగా విద్యార్థులకు శిక్షణ

—విద్యా సంఘం యోచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 15:

ఏదో ఒక వృత్తికి ఉపకరించే శిక్షణను విద్యావిధానంలో అవిభాజ్య భాగంగా ప్రవేశపెట్టే విషయం విద్యాసంఘం పరిశీలనలో వున్నది.

కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం.సి. చాగ్లా నేడు విద్యా సంఘంతో సమావేశం జరిపినప్పుడు ఈ విషయం వెల్లడి చేయబడింది. అన్ని స్థాయిలలో విద్యా ప్రమాణాలు పెంపొందించవలసిన ఆవశ్యకతను గురించి శ్రీ చాగ్లా ఈ సమావేశంలో పేర్కొంటూ నిన్న ప్రమాణాలతో జాతి కోర్కెలను సంతృప్తిపరచడం సాధ్యం కాదన్నారు.

ముఖ్యంగా స్వాతంత్ర్యం అభించిన తర్వాత విద్యారంగం అద్భుతంగా సాధించిన విస్తరణ దృష్ట్యా ఇప్పుడు విద్యా ప్రమాణాలను పెంపొందించడం తప్పనిసరి అన్న విషయం విద్యాసంఘం గుర్తించాలని శ్రీ చాగ్లా కోరారు.

విద్యా విధానాన్ని గురించి సమగ్రంగా పరిశీలన జరిపే నిమిత్తము గత సంవత్సరంలో ఏర్పాటైన ఈ విద్యా సంఘం పెక్కు రాష్ట్రాలలో పర్యటించింది. వచ్చే మార్చి 31వ తేదీనాటికి విద్యా మంత్రిత్వశాఖకు నివేదికను ఈ సంఘం సమర్పించవలసి ఉన్నది.

ఈ నివేదిక తన చేతికి అందిన తర్వాత అందులోని సిఫార్సులను గురించి పరిశీలించే నిమిత్తం వివిధ రాష్ట్రాల విద్యామంత్రులు, విద్యావేత్తలను సమావేశం ఏర్పాటుచేయాలని శ్రీ చాగ్లా ఆలోచిస్తున్నారు.

జాతీయ ప్రాధాన్యతకల ఈ సంఘం సిఫార్సులు అవుల విషయంలో చాలావరకు దేశంలో ఏకీభావము వెలకొనగలదని తాను ఆశిస్తున్నట్టు శ్రీ చాగ్లా విద్యాసంఘానికి చెప్పారు.

తానిప్పుడు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలు తాత్కాలికమైనవని మాత్రమేనని, ఏ విషయంలోకూడా విద్యా సంఘం తన ప్రాథమికానికి లోనురావాలని తాను వాంఛించడం లేదని విద్యామంత్రి అన్నారు.

నేపాల్ రాజ దంపతులు

విశాఖపట్నం, డిసెంబర్ 16: నేపాల్ రాజు మహేంద్ర, రాణీరత్న నేటిపిదయం ఇక్కడకు వచ్చినప్పుడు వారికి ఘన స్వాగతం అభించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి, రాష్ట్రపతి తరపున శ్రీ ఎ. కె. కె. నంబియార్, ఐ. ఎస్. పర్కర్, కెప్టెన్ కురువెల్ల, కలెక్టర్ శ్రీ అబిద్ హుసేన్ శ్రీ ఎం తి కల్కి హుస్సేన్ మునిసిపల్ కమిషనర్ చైర్మన్ శ్రీ టి. ఎస్. ఎస్. రాజు, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ రాజాసాగి సీతారామరాజు రాజదంపతులకు స్వాగతం పలికారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి విదేశీ ఋణ సహాయం

అమెరికా మినహా మిగిలిన రాజ్యాలు వాగ్దానాలను నెరవేర్చినట్లు వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 16—భారత తృతీయ ప్రణాళిక ఆఖరు సంవత్సరానికి, అంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి, ఆర్థిక సహాయం చేయడానికివాగ్దానంచేసినదేశాలలో అమెరికా మినహా మిగిలినవన్నీ తమ సహాయాన్ని పూర్తిగానో లేక పాక్షికంగానో అందజేశాయి.

1965—66 సంవత్సరానికి 207.14 కోట్ల రూపాయల ఋణాన్ని ఇస్తానని అమెరికా వాగ్దానం చేసింది.

భారత్—పాకిస్తాన్ సరిహద్దు ప్రారంభం కాగానే, అమెరికాతో సహా కొన్ని పాశ్చాత్య రాజ్యాలు భారత్‌కు తమ ఆర్థిక సహాయాన్ని నిలిపివేశాయి. వారిలోకొందరు ఇప్పుడు తిరిగి తమ సహాయాన్ని భారత్ వినియోగించుకొనడానికి అనుమతిస్తారు. అందులో కెనడా ఒకటి. అమెరికా సహాయం విషయమై ఇంతవరకు ఏలాంటి ఇస్తానని కుదరలేదు. కాని భారత్ దేశం నిల్వలను దిగుమతి చేసుకొనడానికి 5 కోట్ల డాలర్ల ఋణ సహాయాన్ని అందజేయనున్నట్టు అధ్యక్షుడు జాన్సన్ ఇటీవలనే ప్రకటించారు. అయితే ఋణదాతల సంఘం సమావేశంలో అమెరికా చేసిన వాగ్దానానికి తగ్గ ఋణాన్ని ఎలాంటి సంబంధం లేదు.

1965—66 సంవత్సరానికై ఋణదాతల సంఘం సమావేశంలో ఆరూ రాజ్యాలు ప్రకటించిన ఋణ సహాయం మొత్తం 489 కోట్ల రూపాయలలో సగం భాగం ఆ దేశాలకో సరకు కొనుగోలుకు ఉద్దేశించినట్టిది. ఇటీలీ వాగ్దానం చేసిన 17.14 కోట్ల రూపాయలు, ఫ్రాన్స్ వాగ్దానం చేసిన 9.52 కోట్ల రూపాయలు పస్తుతం కొనుగోలుకు సంబంధించినట్టివే.

బ్రిటన్ తో తెగతెంపులు

పెక్కు ఆఫ్రికన్ రాజ్యాల వెనుకంజ

లండన్, డిసెంబర్ 16—రొడీషియాలోని శ్వేతజాతి ప్రభుత్వాన్ని అణచివేయుటకు పోయినట్లయితే బ్రిటన్‌తో దౌత్య సంబంధాలకు తెగతెంపులు చేసుకొనాలన్న ఆఫ్రికన్ రాజ్యాల సమైక్య సాధన సంస్థ తీర్మానాన్ని ఆఫ్రికాలోని రెండు దేశాలు మాత్రమే (టాంజానియా, గినీ) పాటించాయి.

సంస్థ తీర్మానాన్ని పూర్తిగా అమలు జరుపడానికి తాము కూడా సంకల్పించామని ఉగాండా ఉపాధ్యక్షుడు కంపాలాలో ప్రకటించారు. అయితే బ్రిటన్‌తో తెగతెంపులు చేసుకునేది లేనిది ఆయన వెల్లడించలేదు.

ఇథియోపియా, జాంబియా, టునీసియా, నైజీరియాలు సంస్థ తీర్మానాన్ని పాటించదలుచుకోలేదు. ఘనా కూడా తన నిర్ణయాన్ని అధికారయుతంగా ప్రకటించలేదు. అరబ్ రిపబ్లిక్, మొరాకో, మలావీ ఎలాంటి వ్యాఖ్యను చేయ నిష్టపడడంలేదు.

బ్రిటన్‌తో దౌత్య సంబంధాలను రద్దుచేసుకొనగలమని నైజీరియా భావించడం లేదని నైజీరియా ప్రధాని సర్ అయూబ్‌కర్ ఇఫేవా బలేవా నిన్న ప్రకటించారు.

రొడీషియాపై కాదువ్వెల్లు అధినేతల అసమావేశం విజయవంతం అగలదని తాను నమ్ముతున్నానన్నారు.

ఫారెస్టు డిపార్టుమెంటు ఆంధ్ర ప్రదేశ్

"కుటుంబం పేలములోనికి"

భద్రాచలం డివిజను 1964—65 తాలూకు భద్రాచలం ఫారెస్టు నేల దిగువనుండు భద్రాచలం, చేజు మూలు 1200 కర్రలు 10,000 ఘ. అ. శ్రీ భద్రాచలం ఫారెస్టు ఆఫీసు వారిచేగాని, వారి అనుమతి పొందిన వారిచేగాని ది. 5—1—1966 వ తారీఖున సమయం 9 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును. వివరములకు ఫారెస్టు ఆఫీసు, భద్రాచలం డివిజను, భద్రాచలం వారిని సంప్రదించుట లేదా పోస్టుద్వారా గాని సంప్రదించగలరు.

(సం) వి. బ్రహ్మేశ్వరరావు,
భద్రాచలం 6—12—65 | డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు భద్రాచలం డివిజన్, భద్రాచలం



తయారు S.P.D.P. & T.E.F.C
★ అతి పెద్దగైన ఇన్సులేషను
★ హాతపోసిన రోటర్లు
★ హెచ్చు శక్తిని స్వీకరించుట
★ బలిష్టమైన నిర్మాణము
తయారిదారులు: ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 111/1 ఎ. ఎ. రోడ్డు కలకత్తా-35
ASP/O-4/65

డిస్ట్రిబ్యూటర్లు

ఓరియంట్ డిస్ట్రిబ్యూటర్స్ 26, ఎల్లప్పాలెట్టి వీధి మద్రాసు—1. ఫోన్: 23615

ఓరియంట్ డిస్ట్రిబ్యూటర్స్ 143, వార్డ్ అవెన్యూ వీధి పట్టణ. ఫోన్: 5906

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

నెల్లూరుసందలి 30 మెగావాట్ల థర్మల్ స్టేషన్

టెండరు నోటీసు

స్పెసిఫికేషన్ నెం: C. 184/TBNL 5.

ఈ దిగువ తెలిసిన పనికి డూప్లికేటులో సీలుచేసిన టెండర్లు ఈ దిగువ సంతకపుదారునికి PWD/ 259, బిల్డింగ్స్ ఎటుట, హైదరాబాద్, హైదరాబాద్—4 ఎదుట వారి ఆఫీసులకు 17—1—1966 తేదీ మ. 3 గంటలలోగా అందునట్లు కొరకడమునట్టి, పనిదారు టెండర్లు దిగువ సంతకపుదారుల ఆఫీసులందు 17—1—1966 తేదీ సా. 4 గంటలకు అప్పట్లో హాజరగు టెండర్లు సమక్షములో తెరువబడును.

పని వివరము	అగ్రిమెంటు ఫారము	పనియొక్క మొత్తము విలువ	టెండరు ఫారము వెల	ఇ.ఎం.డి.	టెండరు సెక్యూరిటీ	టెండరు వ్యవధి
		రు.				
పెన్నార్‌నది అడుగుభాగములకు ఇన్‌స్టాలేషన్‌గాలరీ నిర్మాణము మరియు దానికి సంబంధించిన పనులు మరియు పెన్నార్ నది నుండి నెల్లూరు వద్ద నుండు 30 W. M. థర్మల్ స్టేషన్ వరకు వాటర్ మెయిన్ నిర్మాణం.	L.S.	6,00,000	12 నెలలు	15,000	30-60

టెండరు స్పెసిఫికేషనులు కావలసినవారు టెండరు స్పెసిఫికేషన్ ఒక్కొక్క ప్రతికి రు. 30—00 అను (సెర్టిఫికేట్‌తో మాత్రమే) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నెల్లూరుపేట అనుచోటనున్న "Superintending Engineer. Operation, 30 M. W. Nellore Thermal Station, Nellore" అను పేరు మీద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేక వారి బ్రాంచీలలోగాని లేక మరే షెడ్యూల్ బ్యాంక్‌లలోగాని చెల్లింపు పత్రికా క్రాసు చేయబడిన డిమాండు డ్రాఫ్టును జతపరిచి పంపుతూ, P.W.D./259, బిల్డింగ్స్ ఎదుట, హైదరాబాద్, హైదరాబాద్—4 నందలి ఈ దిగువ సంతకపుదారుని ఆఫీసునకు ప్రత్యేకముగా దరఖాస్తులేసి, 20—12—1965 తేదీ నుండి 15—1—1966 వరకు ఆఫీసు పనివేళలు దినములలో పొందవచ్చును.

టెండరు స్పెసిఫికేషనులకై పంపు దరఖాస్తులతోబాటు స్టేట్ తెలిసిన డిమాండు డ్రాఫ్టు జతపరిచి పంపనియెడల అట్టివి పరిశీలింపబడవు. పనియొక్క వివరములు మరియు చెల్లింపు అంగీకరించబడవు.

టెండరు స్పెసిఫికేషన్ ఖరీదు క్రింద బహిరి చెల్లించిన సొమ్ము ఎట్టి పరిస్థితులలోను తిరిగి యివ్వబడదు. టెండరు షెట్లు అమ్ముటకై నిర్ణయించబడిన గడువు తేదీకి తర్వాత టెండరు స్పెసిఫికేషను జారీ చేయబడదు.

(సం) కే. వి. శ్రీనివాసరావు,
చీఫ్ ఇంజినీర్ (సివిల్),
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు
PWD/259, బిల్డింగ్స్ ఎటుట
హైదరాబాద్, హైదరాబాద్ 4

టెలిగ్రామ్: "HYDRAULICS" హైదరాబాద్.
టెలిఫోన్: 32098

అనేక వ్యాధులమీద పని చేసేవి ఒకే దివ్యౌషధం

శివమణి: ప్రత్యేక్ 80 బిళ్లలు రు 15/- స్పెషల్ బిళ్లలు రు 25/-

సంతోషకరం, మేహ సమస్యలు ప్రత్యేకం.

అతి మూత్రం, షుగర్ Diabetes రక్తపు పోటు తగ్గించి పరమ లక్ష విశేషఫలం చేయును. మేహ మర్మలు, వెరు దళపరి, పక్షవాతులు, కీళ్ల నొప్పులు పోవును. ఉబ్బసం, భగందరం, స్త్రీల బుతుదోషం, తెల్లకుసుమ, నడుం నొప్పి తగ్గును. అజీర్ణం, మలబద్ధం పోగొట్టి జలం చేయును.

డాక్టరుగార్లి ఈక్రింద స్థలములలో సంప్రదించి ఔషధములు తీసుకొనవచ్చును.

సంప్రదించువేళలు: ఉ. 7 గం. సా. 4 గంటలవరకు. సంప్రదించుటకు రుసుం రు2/—లు

వీరాల: 17—12—65 ఆదిపి లాడ్జి
ఒంగోలు: 18—12—65 కాచిబోర్డుకేవ
నెల్లూరు: 19—12 65హోటల్ అజంతా
తిరుపతి: 20—12—65 బాలాజీలాడ్జి
కాళహస్తి: 21—12—65 శివాలాడ్జి
రేపాలు: 22—12—65శాంతివిహార్‌లాడ్జి
కడప: 23—12—65తుమ్మలగుంటరూహోటల్
కర్నూలు: 24—12—65వెంకటేశ్వరహోటల్
ఆదోని: 25—12—65 మద్రాసు కేవ
రాయచూరు: 26—12—65 ప్రజా లాడ్జి
గుంతకల్: 27—12—65బృందావనలాడ్జి, రిగల్ టాకీస్‌వద్ద
అనంతపురం: 28—12—65 శాంతి నివాస్ రిక్రెటింగ్ రూమ్సు
హిందూపురం: 29—12—65 సంజీవయ్య బిల్డింగ్
బెంగుళూరు: 30& 1—12—65 న్యూ మైసూరు కేవ సెంగాల రోడ్డు.
హైదరాబాద్: 2& 3—1—66 తాజమహల్ హోటల్, కింగ్‌కోటి.
నరంగల్: 5—1—66 హోటల్ నటరాజన్.
ఖమ్మంపెట్టు: 6—1—66అలమల్లిపాలిక్లినిక్.
కాకినాడ: 9—1—66రుంత్రిప్రగడపాలిక్లినిక్.
విశాఖపట్నం: 10 &11—1—66హోటల్ విశాఖ (టర్బర్ పత్రం)

డా॥ పెద్దింటి శివప్రసాదశాస్త్రి,
పైగ్రాం రోడ్, రాజమండ్రి—1.

అగ్రగణ్యత!



ఏషియన్ పెయింట్స్ భారత దేశపు అత్యధిక పెయింట్ల ఎగుమతి దారులు. తమ మొత్తం తయారైన సరకులో 10% ఎగుమతి చేయుచున్నారు. మధ్య తూర్పుప్రాంతం, ఆఫ్రికా, ఆగ్నేయాసియా, మరియు దూరప్రాచ్యంలో మన దేశమునకు చాలా అగత్యమైయున్న విదేశ మారకమును సంపాదించుచున్నారు. ముద్రకట్టిన పెయింట్లు, నీటి పెయింట్లు, సింథెటిక్ ఎనామెల్స్ మరియు అనుబంధ ఉత్పత్తులు.

ఇందులకు రహస్యం? కఠినమైన శ్రేష్ఠత అనుపు మరియు సామర్థ్యమైన సేవ!

ఏషియన్ పెయింట్స్ ఎక్కడ రంగు కావలెనో అక్కడ!

ఏషియన్ పెయింట్స్
(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్,
జాన్ బాంబర్స్, పరాల్ స్ట్రీట్, బొంబాయి-1.

వృత్తి ఉద్యోగాల పట్ల బాలబాలికల మక్కువ

—పరిశోధనలో వెల్లడైన విశేషాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 16— బాలుర ప్రథమ ఆసక్తి ఇంజనీరులు అవుదామని బాలికల ప్రథమ దాంక్ష డాక్టర్లు కావాలని రాష్ట్ర విద్యాసంస్థ నిర్వహించిన ప్రయోగాత్మక పరిశీలనలో వృత్తికి సంబంధించి బాలబాలికల వాంఛలు పైవిధంగా వెల్లడయినవి.

హైదరాబాద్‌లో 1450 మంది బాలబాలికల విషయంలో మూడుసారులుగా యీ పరిశీలన జరిపారు. మూడు తరగతులు కూడా ఒకేరకంగా విద్యార్థుల అభీష్టాల వ్యక్తులు అయినవని, పరిశీలన నిర్వహించిన రాష్ట్ర విద్యాసంస్థ డైరెక్టరు శ్రీ సి. బి. రావు తెలియజేశారు.

తల్లిదండ్రులు విద్యావంతులుగా వుండి, బుద్ధికౌశల్యానికి సంబంధించిన వాతావరణం వున్న యిండ్లనుంచి వచ్చిన బాలబాలికలు బుద్ధికౌశల్యానికి సంబంధించిన వృత్తులను ఎన్నుకొన్నారు. ఇది గమనార్హం. దీన్నిబట్టి పాఠశాలల్లో, అధికంగా బుద్ధికౌశల్యానికి సంబంధించిన వాతావరణం నెలకొల్పినట్లయితే తెలివికి, విజ్ఞానానికి సంబంధించిన వృత్తులను పిల్లలు ఎన్నుకోగల అవకాశం వుందగలదని శ్రీ సి. బి. రావు తెలియజేశారు.

ఫిలిం తారలంటే పిల్లలకు మోజు ఉన్నప్పటికీ, ఫిల్మ్ కుటుంబ వృత్తిగా కోరుకున్నవారు 2 శాతం మాత్రమే.

సరూపస్త్రీలుగాను, టెమిస్టులుగాను,కవులు, నాటకకర్తలుగా వుండుటకు బాలురు, బాలికలు కూడ చిట్టచివరిస్థానం యిచ్చారు.

తీసర్టిఫికట్లుగా వుండుటకు ఏ ఒక్కరూ అభిష్టం సూచించలేదు.

11 నుంచి 14 యేళ్ల వయస్సువారు 14 నుంచి 16 సంవత్సరాలువున్నవారు, 16 నుంచి 17 యేళ్ల వయస్సుకు చెందిన బాలబాలికల విషయంలో యీ వృత్తి అభీష్టము నకు సంబంధించిన పరిశీలన జరిగింది.

ప్రతిబాలునికి, బాలికకు వ్యక్తిగతంగా విలక్షణమైన ఒక నైపుణ్యం వుంటుందని, వారి వ్యక్తిగత నైపుణ్యాలను వెలికి తీసికొనిరావటానికి ఉపాధ్యాయులు తోడ్పడాలని శ్రీ రావు అన్నారు. పాఠ్యాంశాలు బోధించటమే కాకుండా పంథంలోనూ వ్యక్తిగతంగాను విద్యార్థి పరిపూర్ణత సాధించేవిధంగా ఉపాధ్యాయుడు విద్యార్థులకు సహాయపడాలని శ్రీ రావు సూచించారు.

సామర్లకోట పౌర రక్షణ సంఘం ఏర్పాటు

కాకినాడ, డిసెంబరు 16—సామర్లకోట పట్టణ కాంగ్రెసు సంఘం ఆధ్వర్యమున పౌర రక్షణ దళం సభ్యులు సమావేశమై సంఘాన్ని ఎన్నుకొన్నారు. సహకార శాఖామంత్రి శ్రీ తోట రామస్వామి పౌర రక్షణ దళం కార్యక్రమమునకు, కార్యాలయానికి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

సర్వశ్రీ యోరుబండి సూర్యనారాయణ (పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు) యేలేటి పద్మరాజు(సి. పి. సి. సభ్యుడు) శ్రీ మహ్మద్ యుస్మాన్ (ఎం. ఎల్. ఎ.) శ్రీ చందలాడ చిన వీర్రాజు (డి. పి. సి. సభ్యుడు) చందలాడ అగస్త్యయ్య, పట్టవల్లి సత్యం, జేతిన వెంకట్రాజు, సి. ఎల్. రత్నంరాజు, దర్బారాంపి, మృత్యుంజయార్యారావు, నీలం తిరుపురావు, ఆయోధ్యల బాల గంగాధరం ప్రభృతులు సభ్యులు. పట్టణ పురోభివృద్ధి గురించి కార్యక్రమములు నిర్వర్తించుటకు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనుటకు, తీర్మానములుచేసే కార్యక్రమము నిర్వహించారు. (స్వ.వి.)

రక్షణనిధికి బందరు న్యాయవాదుల సంఘం విరాళం

బందరు, డిసెంబరు 16— బందరు న్యాయవాదుల సంఘంవారు ఈ వెల 11 వ తేదీ మధ్యాహ్నం, కలెక్టరు శ్రీ జయకర్ పి. జాప్తునకు, రు. 1001 రక్షణ నిధి క్రింద సమర్పించారు. ఈ సంఘం లలిత కళల విభాగం వారు నాటక ప్రదర్శనం ద్వారా ఈ మొత్తం సేకరించారు. (స్వ.వి.)

* * ఆకాశవాణి * *

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7.]
ఆంగ్లంలో వార్తలు: ఉ॥8; మ॥ 1.30: సా॥ 6; రా॥ 9.

శనివారం; డిసెంబరు 18

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.05 సంగీత శిక్షణ 7.30 వేణువు 7.45 సుగం సంగీత్ 8.15 సంకీర్తనం 8.30 విజయవాడ ఎలె.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 తరుణ భారతి 2.00 సగం సంగీత్ 3.30 బాలానందం.

సా. 5.30 స్థానిక ప్రకటనలు 6.25 ప్రస్తుతాంశం 6.30 వ్యాపారాయికవిద్యాలు అ భా సంగీత కార్యక్రమము 11.05 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప (265.5 మీటర్లు)
విశాఖపట్నం (322.6 మీటర్లు)

సా 5 30 నుండి రా. 9.30 వరకు

"ఉ. 6.30 ఎ ఎలె 8.00 ఎ ఎలె. మ. 11.45 ఎం.ఎల్. ప్రపుల్ల 12.30 ఎ ఎలె 2.00 నేబుపు 2.30 ఇ. నాగరాజ సా. 5.30 ఎ ఎలె 7.15 ఎ ఎలె 7.30 రేడియో సంగీత్ సమ్మేళన్ 8.55 ఎ ఎలె 11.05 జనగణమన

విజయవాడ

(357 1 మీటర్లు)

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 సంగీత శిక్షణ 7.30 పాలవెల్లి 8.30 రామ వరపు సుబ్బారావు: వీణ.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 తరుణభారతి.

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5 35 లలిత సంగీతం 6.05 పద్య పఠనము 6.15 ప్రాంతీయ వార్తలు 6.25 ప్రస్తుతాంశం 6.30 వ్యాపారాయిక విద్యాలు 7.15 దీక్ష 7.30 రేడియో సంగీత్ సమ్మేళన్ 9.30 అ.భా. సం. కార్యక్రమము 11.05 జనగణమన.

మద్రాస్-ఎ

(416.7 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.05 బాజికి స్వామినాథన్ 6.45 తుదిప్పాల్‌గ్ 6.45 అరుణ్‌వాక్కు 7.30 సంగీతామృతం 8.15 దివ్య ప్రబంధం 9.15 చిత్రగానం 9.45 రాగవిపంచి 10.00 జాకీ స్వామినాథన్ 11.00 నవవిధభారతి లలె 12.00 ఆర్. జయరామన్ 12.30 పావనాంశ కృతులు మ. 1.00 ఆర్. జయరామన్ 1.40 వాద్యగోష్ఠి 1.50 గీతమంజరి 2.10 అలమేలూ పట్టాభిరామన్ 2.40 వి.ఎన్. గణపతి. క్లారినెట్ 3.10 వీణ 5.00 వీణ 5.30 అలమేలూ పట్టాభిరామన్ 6 05 ప్రాంతీయ సెయిరిగిల్ 6.20 సంగీత మంజరి 6.45 వ్యవసాయదారులకు 7.30 సంగీత సమ్మేళన్ 9.15 చిత్రగానం 9.30 అ.భా.సం. కార్యక్రమము 11.05 ప్రాంతీయ సెలంటిగల్ 11.10 ఇరుగాటలింగల్ 12.00 జనగణమన.

మద్రాస్ బి

(211.3 మీటర్లు)

ఉ. 6.30 వందేమాతరం 6.35 ఎ ఎలె 7.15 సంగీతమంజరి 7.20 ఎ ఎలె.

మ. 1.00 పాశ్చాత్య సంగీతం 2.00 మధుర గీతం.

సా 5 30 పాశ్చాత్య సంగీతం 6 05 ఎ ఎలె 6.20 స్థానిక ప్రకటనలు 6.40 వి. ఎస్. గణపతి : క్లారినెట్ 7.15 చిత్రగానం 7.20 గీతమాలిక 8.15 ఇష్టకోలం 9.30 పాశ్చాత్య సంగీతం 11.05 జనగణమన.

శ్రీ భవానీ ప్రసాద్ కాంగ్రెసులో చేరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబర్ 16

శ్రీ భవానీ ప్రసాద్ ప్రజాపార్టీకి రాజీనామా చేసి కాంగ్రెసులో చేరారు.

ఇండోనేసియా అంతరంగిక పరిస్థితి

న్యూఢిల్లీ, డిసెంబర్ 15 : ఇండోనేసియాలోని భారత రాయబారి శ్రీ పి. లక్ష్మీ నిన్న ఇక్కడ విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ దినేష్‌సింగ్‌నుకలుసుకొని ఇండోనేసియాలో ఇటీవల జరిగిన తిరుగుబాటు ప్రయత్నాన్ని గురించి, ఇతర పరిణామాల గురించి వివరించారు.

సైప్రస్‌లో విదేశీ సేనల ఉపసంహరణ

సోవియట్ ప్రతినిధి సూచన

ఐక్యరాజ్యసమితి, డిసెంబర్ 15 : సైప్రస్ నుంచి విదేశీ సేనలన్నిటినీ ఉపసంహరించాలనీ, బ్రిటిష్ సైనిక స్థావరాలను ఎత్తివేయాలనీ సోవియట్ యూనియన్ నిన్న కోరింది.

ఏజంట్లు కావలయును

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు న్యూస్ వెండర్లు, కావలెను

ఊరు:	జిల్లా :
ఖమ్మం	— గుంటూరు
అన్నవరం	— పశ్చిమగోదావరి

మేనేజరు, ఆంధ్రపత్రిక

ఎలక్ట్రిక్ & రేడియో గైడ్

ఎలెక్ట్రికల్ ఇంజినీరింగ్, రేడియో రిపేరు—మెకానిజం, అలాయింగ్, ఎలెక్ట్రికల్ మోటార్ వైండింగ్ & వైరింగ్ ఎన్నో ఉపయోగకర్చు నేర్చుకొండి. రు. 50కి ట్రాన్‌స్మిటర్ తయారుచేయుటకు స్వంత టెలిక్ట్రికల్ వర్క్‌షాపు పెట్టుకొనుటకు నేర్చుకొనండి. (800 బొమ్మల పుస్తకం) రు. 12–50 వి. పి. పోస్టేజి రు.2.
Sulekha Book Depot (E), Aligarh.

నేడే చూడండి!
లీలామహల్ - నెల్లూరు
రోజూ 3 ఆటలు
ఆదివారం ఉదయం ఆటకూడా కలదు.
ఇప్పటికి విడుదలైన రాత్రి జీవిత విశేషాలను చిత్రీకరించిన చిత్రాలలో మేటి చిత్రం!!
కన్నులబిందుకేసే ఈస్ట్‌మన్ కలర్‌లో రాత్రివేళ పాటన్‌ను చూసే బ్రహ్మాండమైన చిత్రం!!!

పారిస్ రాత్రికన్యలు
(కలర్‌లో)
తదుపరి కేంద్రం:
లీలామహల్ - విజయవాడ
ప్రీమియర్ ఫిల్మ్స్ వారి
మద్రాసు—2 వారి విశదల
SUVARNA

దిగ్విజయమైన 3 వారం
ఆదినుండి తుదివరకు
మిమ్ములను రంజింప చేసే
సస్పెన్సు చిత్రం!
తప్పకుండా చూడండి!!!
సవరంగ్ - విజయవాడ
రోజూ 3 ఆటలు
ఆదివారం ఉదయం ఆటకూడా కలదు



24-12-65 నుండి (రోజూ 3 ఆటలు)
పానిక్ ఇన్ బ్యాంకాక్
(ఈస్ట్‌మన్‌కలర్—ఫ్రాంస్కోప్)
25 శని, 26 ఆదివారం
ఉదయం ఆట కూడాకలదు,
పూర్ణా - వైజాగ్
లీలామహల్ - గుంటూరు
త్వరలో:
స్వామి - రాజమండ్రి
లీలామహల్ - నెల్లూరు
—పూర్ణాప్రొడక్షన్స్ వారిజ
SUVARNA

కృతజ్ఞతాంజలి!

శ్రీ యన్. టి రామారావుగారి

నాయకత్వమున దేశరక్షణ నిధి సేకరణకై బయలుదేరిన మీ అభిమాన కళాకారుల బృందానికి ఆంధ్ర ప్రజావాహిని అడుగడుగునా ఇచ్చిన ఘనస్వాగతాలు, ఉత్సాహ ప్రోత్సాహాలు మరువరానివి.

మహాజనులారా!

మీ దాతృత్వం, త్యాగశీలత మా నాయకుడైన రామునికి, మా బృందానికి వేయి ఏనుగుల బలాన్నిచ్చి, అమితోత్సాహం కలిగించింది. కుంటివారు, గ్రుడ్డివారు, నిరుపేదలు నా సంచిలో వేసిన ప్రతినాణెము మరియు తల్లులు, సోదరీమణులు త్యాగంతో సమర్పించిన పవిత్ర మాంగల్యాలు మా హృదయాలను కదలించివేశాయి. మా బాధ్యతలను గుర్తింపజేశాయి.

ప్రజానీకానికి:

దాతలకు, లోకల్ కమిటి సభ్యులకు, డిస్ట్రిబ్యూటర్సు, ఎగ్జిబిటర్సు, మరియు - N. T. R's N. D. F. కమిటి సభ్యులకు, స్టూడెంట్సుకు, మరియు మేము ప్రతిఒక్కరివద్దకు వెళ్ళి అర్థించుటకు తగిన సౌకర్యాలు కల్పించిన పోలీసు ఆఫీసర్సు, వారిసిబ్బందికీ మా యాత్ర దిగ్విజయంకావాలని శుభాకాంక్షలు పంపిన ప్రొడ్యూసర్సు, మరియు మిత్రులకు, నాయకుని ఆదేశాలను చిత్తశుద్ధితో పాటించి యీ మహాయజ్ఞాన్ని జయప్రదం కావించిన తోటి కళాకారులకు ఈ పవిత్ర కార్యంలో నాకు స్థానమిచ్చిన శ్రీ రామారావుగారికి మరియు గౌరవనీయులైన అమాత్యవరేణ్యులందరికి శ్రద్ధాంజలి ఘటిస్తూ సమోవాకాలతో,

నా కృతజ్ఞత తెల్పుచున్నాను.

ఇట్లు,
మీ అభిమాన నటుడు,
కాంతారావు.

మద్రాసు,
14-12-'65

డిస్ట్రిబ్యూటర్సు : అనిల్ ప్రభాస్ ఎంటర్‌ప్రైసెస్

Printed and Published for Nageswara Rao Estates (Private)Ltd by S. Radhakrishna at the Andhra Patrika Press. Gandhi Nagar. Vijayawada-3. Editor; S. Sambhu Prasad, Phone: Vijayawada 2667 & 2660.